కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 17, నవంబర్ 2023 16 పేజీలు

# నేడు జిల్లాలో ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటన

## మూడు నియోజకవర్గాల్లో పర్యటించనున్న సిఎం




కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త : కరీంనగర్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో అన్ని పార్టీల అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. అయితే బీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, అన్ని పార్టీల కంటే ముందుగానే పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన విషయం విధితమే. ఇప్పటికే రెండుసార్లు కరీంనగర్ జిల్లాలో అధికారం చేజిక్కించుకున్న బీఆర్ఎస్ పార్టీ మరోసారి తన జెండా నాలుగు నియోజకవర్గాల్లో ఎగురవేయాలని చూస్తుంది.

2లో...

# హుజురాబాద్‌లో దూసుకుపోతున్న కారు పార్టీ

స్పీడ్‌ను అందుకోలేకపోతున్న ప్రతిపక్షాలు

2 లో..




జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కొద్ది రోజుల్లో జరగబోతున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో నిన్న మొన్నటి వరకు నామినేషన్ల పర్వం ఒక పక్క.. విత్‌డ్రాల పర్వం బుధవారం మరోపక్క.. ముగియడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి స్పీడ్‌కు ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఎక్కడా బ్రేకులు వేయలేకపోతున్నాయి. దీనితో రెట్టింపు ఉత్సాహంతో కారు స్పీడ్ పెరిగి ముందుకు దూసుకుపోతుంది.

# అయోమయంతో బిజెపి నాయకులు, కార్యకర్తలు





- సమన్వయం చేయకపోవడంతో పార్టీకి నష్టం
- ప్రచారాలకు, మీటింగులకు ఆహ్వానించటంలేదని ఆగ్రహం
- అలక వీడని నాయకులు, కార్యకర్తలు
- పట్టించుకోని బిజెపి అగ్రనాయకత్వం

2 లో..

# పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



2 లో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

# నిర్దేశిత గడువులోగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త: జిల్లాలో నిర్ధేశిత గడువులోగా ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్ కలిసి రిటర్నింగ్ అధికారులు నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లుపై కలెక్టర్‌లోని చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు.



2 లో..

# హుజూరాబాద్‌లో దూసుకుపోతున్న కారు పార్టీ

మొదటి పేజీ తురువాయి..

ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి, పార్టీ శ్రేణులు కార్యకర్తలు గ్రామాలలో ప్రచారాన్ని మరింత వేగవంతం చేసారు. నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో కౌశిక్‌రెడ్డి ప్రచారం ఇప్పటికే రెండోవ రౌండ్ పూర్తికావచ్చింది. మొదటి రౌండ్‌లో కౌశిక్‌రెడ్డి దూకుడు స్వభావం గల వ్యక్తి అని, ప్రతిపక్ష పార్టీలు చేసిన ఆరోపణలను కాలరాస్తూ, గ్రామాలలో చేతులెత్తి.. శిరస్సు వంచి అవ్వలు.. అక్కలు.. చెల్లెలు, అన్నలు, తల్లులు, అయ్యలు అంటూ వారి కడుపులో తలకాయ పెట్టి, గదవపట్టుకుని ఓట్లు ఆశిస్తుండడంతో కౌశిక్‌రెడ్డిపై గ్రామాలలో ప్రజలు సానుభూతి కనబరుస్తుండగా, ఆయన భార్య శాలినిరెడ్డి మీ ఇంటి ఆడబిడ్డను ఒక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలంటూ కొంగు చాచి అడుగుతున్న అంటూ ఆమె చేస్తున్న విజ్ఞప్తులను మహిళలు ఆసక్తిగా వింటూ ఆలోచనలో మునిగిపోతున్నారు. వారం రోజుల క్రితం రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డిలు జమ్మికుంటలో నిర్వహించిన రోడ్డు షోకు గ్రామాల నుండి ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. హరీష్‌రావు బిఆర్ఎస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో.. తెలంగాణను ఎలా ముందుకు తీసుకుపోవాలో.. ప్రజలకు వివరించిన తీరు ఓటర్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఆరోజు నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగిపోయింది. అప్పటి నుండి పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు చురుకుగా పనిచేస్తున్నారు. కౌశిక్‌రెడ్డి ప్రచారంలో వచ్చిన మార్పులు ఓటర్లను ఓట్లు వేయమని ప్రాధేయపడుతున్న తీరు నియోజకవర్గంలో సర్వత్ర చర్చానీయాంశంగా మారింది. ప్రతిపక్ష పార్టీలు నోరు పారేసుకున్న వారి మాటాలకు ఎలాంటి కౌంటర్ ఇయ్యకుండా 10సంవత్సరాల కాలంలో కేసిఆర్ హుజురాబాద్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ, మరో వెయ్యికోట్ల రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని సిద్దిపేటలా తీర్చిదిద్దుతానంటున్న కౌశిక్‌రెడ్డి మాటలు ఓటర్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఎన్నికల తేది కేవలం 13రోజులు ఉండడంతో శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో జరగనున్న ప్రజా ఆశీర్వాద సభ ఉండడంతో నియోజకవర్గంలోని 5మండలాల నుండి లక్ష మందకిపైగా జనాన్ని సభాస్థలికి తరలిస్తున్నారు. దీనితో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మితిమీరిన ఉత్సాహంతో సభ ఏర్పాట్లలో మునిగి తేలుతున్నారు.

**దళితబంధు పథకం ఆవిష్కరణకు వచ్చిన సిఎం.. తిరిగి నేడు రాక..** 2021లో జరిగిన రాజకీయ పరిణామాలలో భాగంగా ఈటల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బయటకు వెళ్లిపోయిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో అనేక పెను మార్పులు జరిగాయి. ఆనాడు ఉప ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చిన ముఖ్యమం త్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హుజురాబాద్ నియోజకవర్గంను దళితబంధు పథకంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఆవిష్కరించారు. ఆ తదుపరి ఎన్నికల నోటిఫికేషన్ రావడం, బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ నిలబడడం, ఆయనకు పోటీగా బిఆర్ఎస్ అభ్యర్థిగా గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌ను నిలపడం ఏకకాలంలో జరిగిపోయాయి. ఆ ఎన్నికల సమయంలో ప్రగతిభవన్ నుండి వచ్చిన ఆధేశాల మేరకు ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఆ తర్వాత ఈటల రాజేందర్ తెలంగాణ రాష్ట్రంలోనే కేసిఆర్‌ను ప్రధాన ప్రత్యర్థిగా భావిస్తు రాజకీయంగా ఇంత వరకు రణరంగం సృష్టించాడు. మొదటి సారిగా నేడు జమ్మికుంట సమావేశానికి వస్తున్న కేసిఆర్ ఈ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చే వరాల మూటలపై.. ఆనాడు నా తమ్ముడు ఈటల రాజేందర్, నా కుడిభుజం అంటు రైతుబంధు పథకం పట్టాదారు పాస్‌బుక్ ఆవిష్కరణ సభలో అన్న మాటలు ఇరువురి మధ్య గాలిలో దీపంలా మిగిలిపోయాయి. నా అన్న అని అన్న ఈటల రాజేందర్ నేడు గజ్వేల్‌లో అన్నపై పోటీలో నిలవడంతో ఈటల రాజేందర్ రెండు చోట్ల చేస్తున్న పోటీపై.. బిసి అభ్యర్థి సిఎం అభ్యర్థి అన్న బిజెపి రాజకీయ ఎత్తుగడపై కేసిఆర్ మాట్లాడే ప్రసగంపై నియోజకవర్గంలో రాజకీయ మేధావులు, విశ్లేషకులు ఎదరుచూపులు చూస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించడానికి కేసిఆర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చే వరాల మూటలపై కౌశిక్ పక్క గెలుపుపై కేసిఆర్ నోట ఏం మాటలు రానున్నాయో.. అంటూ అన్ని వర్గాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నిర్ధేశిత గడువులోగా ఓటరు సమాచార స్లీప్పుల పంపిణీ పూర్తి చేయాలి

మొదటి పేజీ తురువాయి..

ఇప్పటికే ఓటరు సమాచార స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా పంపిణి ప్రారంభమైనందున ఓటరు సమాచార స్లిప్పులన కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పంపిణి చేపట్టాలన్నారు. జిల్లాలో సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల పరిధిలో 547 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిర్ధేశించిన మేరకు కనీస మౌలిక సదుపాయాల ఉండేలా చూసుకోవాలన్నారు. హోమ్ ఓటింగ్ షెడ్యూల్ ప్రకారం చేపట్టాలన్నారు. హోమ్ ఓటింగ్ ఎలాంటి ఆరోపణలు లేకుండా టీమ్‌లు పారదర్శకంగా చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారులు హోమ్ ఓటింగ్ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జరిగేలా మానీటరింగ్ చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బందికి శిక్షణ నిర్వహించే వేదికల వద్ద ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. అత్యవసర సేవలో ఉన్న ఉద్యోగులకు రిటర్నింగ్ కార్యాలయం వద్ద పెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం నింబందనల మేరకు రాండమైజేషన్ ఈవిఎం కమిషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. తుది బరిలో ఉన్న అభ్యర్థులు తెలినందున నోడల్ అధికారుల అందరూ సమన్వయంతో వ్యవహరిస్తు ఎన్నికలు నిష్పక్షపాతంగా స్వేచ్ఛయిత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు అనందర్ కుమార్, మధుసుదున్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటన

మొదటి పేజీ తురువాయి..

అందుకు తగ్గట్లుగానే బీఆర్ఎస్ అభ్యర్థులు కరీంనగర్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్‌లలో జోరుగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గాల్లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసిఆర్ శుక్రవారం పాల్గొని ప్రసంగించనున్నారు. ముఖ్యమంత్రి మొదటగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగే సభలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్‌ను గెలిపించాలని కోరనున్నారు. అనంతరం చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధరలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి పాల్గొని సుంకె రవిశంకర్ తరుపున, అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాదలో కౌశిక్‌రెడ్డి తరుపున ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొననున్నారు. సీఎం కేసిఆర్ పర్యటనకు సంబంధించి కరీంనగర్, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఇప్పటికే సభ ఏర్పాట్లను పూర్తి చేశారు. నియోజకవర్గం నుండి ఈ ప్రజా ఆశీర్వాద సభలో ప్రజలు భారీగా పాల్గొనేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఏదేమైనప్పటికి బీఆర్ఎస్ అభ్యర్థులు, కార్యకర్తల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ కరీంనగర్ జిల్లా పర్యటన మరింత జోష్ పెంచనుంది.



# పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

మొదటి పేజీ తురువాయి..

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సిఎస్.శ్రీధర, పరోలీస్ పరిశీలకులు కె.కిషోర్, సంబంధిత అధికారులతో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 837 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 130 పోలింగ్ కేంద్రాలు భూపాలపల్లి జిల్లాలో ఉఆన్నయని, వాటికి సిబ్బందిని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కేటాయిస్తారని, ధర్మపురి అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుంచి కేటాయించడం జరుగుతుందని అన్నారు. మన జిల్లాలో మొత్తం 913 మంది ప్రిసైడింగ్ అధికారులు, 913 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1826 మంది ఓపిఓలు, 138 మంది మైక్రో అబ్జర్వర్లను పారదర్శకంగా ఎన్ఐసి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, పెద్దపల్లి, మంథని రిటర్నింగ్ అధికారులు సిహెచ్.మధుమోహన్, హనుమ నాయక్, సంబంధిత అధికారులున్నారు.

# అయోమయంతో బిజెపి నాయకులు, కార్యకర్తలు

మొదటి పేజీ తురువాయి..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతీయా జనతా పార్టీ అధినాయకత్వం తెలంగాణలో అధికారం దక్కించుకోవాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికి కొందరి నిరాశ పరులను సమన్వయం చేయడంలో పార్టీ నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన చెందుతున్నారు. కొందరు ఆశావాహులకు టికెట్లు రాక, టికెట్లు పోందిన వారు పాత నాయకులను, కార్యకర్తలను విస్మరించడంతో వారిని సమన్వయం చేయడంలో పార్టీ విఫలం కావడంతో నాయకులు కార్యకర్తలు పార్టీపై ఉన్న అభిమానంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఆహ్వానించిన కొందరు ఏ పార్టీకి వెల్లలేక మదన పడుతూ, ఆవేదన చెందుతూ అయోమయంలో ఉన్నట్లు సమాచారం. కాగా జగిత్యాల జిల్లాలో మూడు జగిత్యాల, ధర్మపురి, కొరుట్ల అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి జగిత్యాల నియోజక అభ్యర్తి వైద్యురాలు బోగ శ్రావణి, కొరుట్ల అభ్యర్తి నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్, ఇద్దరు అభ్యర్థులు జగిత్యాల, కొరుట్ల, నియోజక వర్గాలకు కొత్తవారు, దర్మపురి అభ్యర్థి ఎస్ కుమార్ మాత్రం ఇప్పటికి ధర్మపురి నుండి ఒక సారి అసెంబ్లీకి పోటి చేసి ఓడి పోయినాడు. తన ప్రచారాన్ని ముమ్మరంగా ధర్మపురి నియోజక వర్గంలో అందరిని సమన్వయం చేసుకుంటు ప్రచారాన్ని నిర్వహించుకుంటున్నాడు.ఇంక బూత్ లేవల్ కార్యకర్తలను, సీనియర్ కార్యకర్తలను గుర్తించి వారిని సమన్వయ పరిచి పూర్తిస్థాయిలో మద్దతు తెలిపే విదంగా ప్రయత్నాలు చేయాలని నియోజక వర్గంలోని కొందరు బిజెపి నాయకులు కొరుతున్నారు.కాగా జగిత్యాల నియోజకవర్గంలో 2,26635, కోరుట్ల 2,36,726, ధర్మపురి 2,24,591 మంది ఓటర్లు ఉన్నారు.మూడు నియోజక వర్గాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు జగిత్యాల నియోజక వర్గా అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్, ధర్మపరి నియోజక అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, కొరుట్ల నియోజక వర్గా అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే విద్యసాగర్ రావు తనయుడు వైద్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా జగిత్యాల నియోజక వర్గ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థిగా వడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజక వర్గ అభ్యర్థి జువ్వాడి నర్సింగ రావు లు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహించుకుంటున్నారు. బిజెపి పార్టీ నుండి టికెట్ ఆశించి బంగపడ్డ నాయకులు మాత్రం ఇప్పటికి మద్దతు తెలుపడం లేదు. జగిత్యాల టికెట్‌కై ఆశపడ్డ ముదుగంటి రవిందర్ రెడ్డి, వైద్యులు ఎడుమల శైలేందర్ రెడ్డి లు శ్రావణి నామినేషన్ రోజు పాల్గొన లేదు, ఇప్పటికి వారు ప్రచారాలలో పాల్గొనడం లేదు, మద్దతు తేలుపడం లేదు. పన్నాల తిరుపతి రెడ్డి, పడాల తిరుపతిలు మాత్రం శ్రావణికి మద్దతు తెలిపి ప్రచారాలలో పాల్గొంటున్నారు. అంతే కాకుండా కొరుట్ల నియోజక వర్గంలో టికెట్ ఆశించి బంగపడ్డ సాంబారి ప్రభాకర్ అరవింద్‌కు మద్దతు తెలుపడం లేదు, ప్రచారాలలో పాల్గొనడం లేదు. అంతే కాకుండా జగిత్యాల నియోజక వర్గంలో జగిత్యాల, రాయికల్ మున్సిపాల్టిలలో వార్డుల ఇంచార్జిలను కాదని కొత్తవారితో పనులను చేయించుకోవడం, అలాగే మండలాల్లో, గ్రామాలలో ఇంచార్జిలుగా కొత్త వారితో ప్రచారాలు నిర్వహించుకొంటున్నారని పలువురు పేర్కొంటున్నారు.అంతే కాకుండా అభ్యర్థుల వెంట కొందరు ఉండి ప్రచారం నిర్వహిస్తూ ఇతర సీనియర్ నాయకులు,కార్యకర్తలను అభ్యర్థులను కలువకుండా వారే ఇతర సీనియర్ కార్యకర్తలను దగ్గరకు రానీయకుండా దూరం చేస్తున్నారని,దీంతో సీనియర్ నాయకులు,కార్యకర్తలు నిరుత్సాహంగా ఉంటున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏమి జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థుల తర్వాత బిజెపి నాయకులు నియోజకవర్గాలలో పరిస్థితి ఏమి జరుగుతుందనే విషయాలు పార్టీ అధిష్టానం నాయకులు పట్టించుకోవడం లేదని కొందరు బిజెపి నాయకులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.15, 20, 30 ఆ పైనే సంవత్సరాల నుండి బిజెపి పార్టీ కోసం పని చేసిన నాయకులను, కార్యకర్తలను ప్రచారాలకు, సమావేశాలకు, రావాలని సంప్రదించడం లేదని, కౌన్సిలర్లతో పాటు ఇతరులకు ఎలాంటి సమాచారం లేకుండా ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా కొందరు నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో చేరడానికి బిఆర్ఎస్ నాయకులు లక్షలలో ఆపర్ ఇచ్చిన వెల్లడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి సిద్దాంతాలను, ధర్మం, న్యాయం నమ్ముకోని పార్టీని ఎళ్ల తరబడి కాపాడి పని చేశామని నేడు బిజెపి కొత్త వారికి అవకాశాలు ఇవ్వడంతోనే పాత వారు పనికి రాకుండా పోయారా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు తెలియకుండానే వార్డులలో ఇంచార్జిలను నియమించి, ప్రచారాలు పనులు చేయించుకోవడం ఎమిటని ప్రశ్నిస్తున్నారు. నియోజక వర్గంలో శ్రావణి ప్రచారం కొత్తవారితోని చెయించుకోవడం పాత వారిని విస్మరించడం సరికాదని వాపోతున్నారు.కొందరు గ్రూపు రాజకీయాలతో పాత వారిని ఆహ్వానించవద్దని ఒత్తిడి తేవడం, దీంతో పాత వారిని పిలువడం లేదు. జగిత్యాల నియోజక వర్గంలో ఎక్కువగా సీనియర్లు , కార్యకర్తలను ప్రచారలకు పిలువడంలేదని, సమావేశాలకు, ర్యాలీలకు పిలువడంలేరని దీంతో మోము వార్డులలోనే ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమాల గడ్డ అయిన జగిత్యాల జిల్లా లో గత 50 ఎళ్లుగా అనేక మంది ఎబివిపి, అర్ఎస్ఎస్, విశ్వహిందు పరిషత్, తో పాటు బిజెపిలో పనిచేసిన వారు అనేక మంది ఉన్నారు.మరి కొందరు హిందువాదంతో బిజెపికే మద్దతు తెలుపుతు వారు భయటకు రాకుండా కనిపించ కుండా పార్టీకి పని చేసే వాళ్లు కూడ ఉన్నారు. అలాంటి వారిని ఐక్యం చేసుకోవడంలో జగిత్యాల, కొరుట్ల,ధర్మపురి నియోజక ప్రాంతాలలో బిజిపి అదిష్టానం దృష్టి పెట్టడంలేదని కొందరు ఘటుగానే విమర్శిస్తున్నారు.ఇప్పటికైన బిజెపి అధి నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టి జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులను, కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను. మాజి ప్రజాప్రతినిధులను సమన్వయ పరిచి వారి సమస్యలు తెలుసుకోని వారికి ఎవరితోని సమస్య ఉన్నదో తెలుసుకోని వారి వారి సమస్యలు పరిష్కరించడం, వారికి మేము ఉన్నమని భరోసా ఇవ్వడం, దైర్యం చేప్పడం, ఐఖ్యమత్యంతోని ఉండి అభ్యర్థులను గెలిపించాలని మీకు సముచిత స్థానం ఉంటుందని, అధిష్టానం మిమ్ములను గుర్తిస్తున్నదని అది మా భాద్యత అని హమి ఇస్తే సీనియర్లు, నాయకులు,కౌన్సిలర్లు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో అభ్యర్థులకు మద్దతు ఇచ్చి వారి గెలుపుకు కృషి చేసే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్ట బందోబస్తు

క్రిటికల్ పోలింగ్ కేంద్రాల తనిఖీ

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

శాంతియుత వాతావరణలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

కోనరావుపేట,ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్ట బందోబస్తుకు చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం కోనరావుపేట మండలంలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు సుద్దాల, నిజామాబాద్, బావుసాయిపేట, నిమ్మపల్లి, కోనరావుపేట, మల్కపేటలను ఆకస్మికంగా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలో శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున్న విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే, శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు పోలీస్ స్టేషన్‌లో మౌలిక సదుపాయాల ఏర్పాటును ముందుగానే చూసుకోవాలన్నారు. క్రిటికల్ ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్, వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్రాల వద్ద పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసినంతరం కోనరావుపేటలో బీఎస్ఎఫ్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. ఆయన వెంట వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ, చందుర్తి కిరణ్‌కుమార్, ఎస్సై అంజనేయులు పాల్నొన్నారు.





# నేరాలు-దారుణాలు

## వాహనాలు తనిఖీ చేసిన జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ



జూలపల్లి,ప్రభాతవార్త :

ఎన్నికల నిర్వహణలో భాగంగా జూలపల్లి,పెద్దాపూర్ గ్రామాలలో గురువారం రోజున జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ వాహనాలను తనిఖీ చేశారు. మద్యం,డబ్బు రవాణాను అరికట్టేందుకు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సహకరిస్తున్నారని అన్నారు. వారి వెంట ఏఎస్ఐ పున్నం చంద్,పోలీస్ కానిస్టేబుల్ రాజేష్ ఉన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తు చఠిన చర్యలు

ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పెద్దపల్లి ఎక్సైజ్ సూపరింటెండ్ మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మద్యం షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మద్యం షాపుల్లోని రోజువారి ఎకౌంటు వివరాలు,రిజిస్టర్ పుస్తకాలను పరిశీలించారు. అదేవిధంగా గుంపుల చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించారు. వాహనాలను తనిఖీ నిర్వహించి అనమానితులను అదుపులోకి తీసుకొని విచారించి వదిలిపెట్టారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పమన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కమిషన్ నియోనిబంధనలను పాటిస్తూ అధికారులను సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎక్సైజ్ సుల్తానాబాద్ సీఐ సామెల్ ఆనందరావు,ఎస్సై సాయిబాబా,కానిస్టేబుల్స్ సంపత్,మహేందర్ తదితరులున్నారు.

# రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే

**వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి కెఆర్ నాగరాజు**

**ఆయా గ్రామాల్లో జోరుగా ప్రచారం..**

**చేరికలు**

**డప్పు దరువు నడుమ కార్యకర్తలతో చిందులేసిన నాగరాజు**

హసన్‌పర్తి,ప్రభాతవార్త

రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని వర్ధన్న పేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి కెఆర్ నాగరాజు అన్నారు.గురువారం మండలంలోని కొత్తపల్లి,మల్లారెడ్డిపల్లి,అర్వపల్లి,బుచ్చయ్యపల్లి,ప ారిచంద్రనాయక్ తండ గ్రామాలో ్ల ఎన్నికల ప్రచారం లో భాగంగా పర్యటించారు.ముందుగా డప్పుచప్పుళ్ల నడుమ మహిళల కోలాటాలతో ఆయనకి స్వాగతంపలికారు.డప్పుకళాకారుల దరువు మధ్య కార్యకర్తలతో కలిసి నాగరాజు చిందులేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్ధి కెఆర్ నాగరాజు మాట్లాడారు. నీళ్ల, నిధులు, నియామకాలు పేరుతో సాధి ంచుకున్న తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు నిరాశే ఎదు రైందని విమర్శించారు.ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి వాటిని అమలు పర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లో అడుగు పెట్టాను తప్ప ఆస్తులుసంపాదించుకోవడానికి కాదన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న అరూరి రమేష్ తన స్వలాభాలకు ఇచ్చిన ప్రాధాన్యత నియోజకవర్గ అభివృద్ధిపై లేదని ధ్వజమెత్తారు. తనను ఆదరించి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి రాగానే పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయక ్త్వంలో తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఆయా గ్రామాల్లో వివిధ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరగా వారికి కెఆర్ నాగరాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఐనవోలులో..**

ఐనవోలు మండలంలోని నందనం గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కెఆర్ నాగరాజు గెలువు కోసం మండల పార్టీఅధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి, నాయకులు యాకర సాంబయ్య, జెట్ట బోయిన రాజు,ఏలియా,మండల సత్యం,ఆరెల్లి రాము, కార్యక రలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో గాయపడ్డ మహిళకు చికిత్స

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయలయ్యాయి. సమీపంలో ఉన్న కౌన్సిలర్ స్పందించి వాహన సహాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయించారు. ఆపద సమయంలో మహిళకు అండగా నిలిచిన కౌన్సిలర్ పలువురు అభినందించారు.



## పురుగుల మందు తాగి ఆత్మహత్య

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన పిట్ల రాజయ్య (55) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో గత ఆరు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. పిట్ల రాజయ్య గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నెల 11న పురుగుల మందు తాగగా, చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడికి భార్య పుష్ప, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.



## ధర్మపురిలో పిచ్చి కుక్కల దాడి

పలువురికి గాయాలు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంలో గురువారం పిచ్చికుక్కలు దాడి చేయడంతో 5గురికి గాయాలు అయ్యాయి.గెస్ట్ హౌస్ వెళ్లే రోడ్డు వద్ద పిచ్చికుక్కలు ఒక్కసారిగా కొందరిపై దాడి చేయడంతో రోడ్డుపైన వెళ్తున్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.గాయపడ్డ వారు చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లారు.ధర్మపురి మండల కేంద్రంలో కొంతకాలం నుండి కుక్కలు స్వైర విహారం చేస్తుండడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు.



## ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

కోరుట్ల, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు బుధవారం రాత్రి గుర్తులు కేటాయించినట్లు ఎన్నికల అధికారి, ఆర్డీఓ రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శాసన సభ ఎన్నికల్లో మొత్తం 15మంది అభ్యర్థులు పోటీలో ఉండగా బీజేపీ నుండి అరవింద్ ధర్మపురికు కమలం పువ్వు గుర్తు, బీఆర్ఎస్ నుండి కల్వకుంట్ల సంజయ్ కారు గుర్తు, కాంగ్రెస్ నుండి జువ్వాడి నర్సింగరావుకు చేతి గుర్తు, బీఎస్పీ నుండి పూదరి నిషాంత్‌కుమార్ కార్తికేయకు ఏనుగు గుర్తు, లోక్‌తంత్రిక్ జనతాదళ్ నుండి అల్లె పాండురంగకు తురా ఊదుతున్న మనిషి గుర్తు, ఉత్తర రాష్ట్రీయ తెలంగాణ పార్టీ నుండి దండు ధనుంజయ్‌కు ఓడ గుర్తు, ధర్మసమాజ్ పార్టీ నుండి పొడేటి రమేష్‌కు బ్యాటరీ టార్చ్, బహుజన్ ముక్తి పార్టీ నుండి దయ్యం రఘువీర్ కుమార్ మంచం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి చెన్నమనేని శ్రీనివాస్‌రావుకు సింహం గుర్తు, భారత చైతన్య యువజన పార్టీ నుండి గుయ్య సాయికృష్ణమూర్తి గన్నాకిసాన్ గుర్తు, స్వతంత్ర అభ్యర్థులుగా ఆరె రాజేందర్‌కు క్రేన్ గుర్తు, మానుక ప్రవీణ్‌కు కెమెరా గుర్తు, ముత్యం రఘుకు బ్రీఫ్‌కేస్ గుర్తు, ఎండి.రషీద్‌ఖాన్‌కు ఆపిల్ గుర్తు, వేముల విక్రమ్‌రెడ్డికు రోడ్ రోలర్ గుర్తులు కేటాయించినట్లు తెలిపారు.



## పోలింగ్ కేంద్రాల తనిఖీలు

కథలాపూర్, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మండలంలోని సిరికొండ, కథలాపూర్, చింతకుంట, తాండ్రియాల, తక్కలపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్‌లు గురువారం పరిశీలించారు. పోలింగ్‌కేంద్రాల్లో విద్యుత్ సరఫరాతో పాటూ ఓటింగ్ కోసం వచ్చే వృద్ధులకు ర్యాంప్ సౌకర్యాలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రం గ్రామాన్ని ఎంతదూరంలో ఉంది, సమస్యలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా అన్ని కేంద్రాల వద్ద ఏర్పాట్లను అధికారుల ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందన్నారు.



## కస్తూర్బా గాంధీ స్కూల్‌కు కంప్యూటర్ సీపీయూ వితరణ



కోరుట్ల, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ప్రెసిడెంట్ వనపర్తి చంద్రమోహన్ జన్మదిన సందర్భంగా కల్లూర్‌రోడ్‌లోని కస్తూర్బాగాంధీ స్కూల్‌లో విద్యార్థినుల అవసరార్థం పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు సుమారు 15వేల విలువ గల సీపీయూను లయన్ చంద్రమోహన్ ఆర్థిక సహకారంతో జిల్లా గవర్నర్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి చేతుల మీదుగా టీచర్లకు ప్రధానం చేయడం జరిగింది. జిల్లా గవర్నర్ ఆధ్వర్యంలో మాదాపూర్ రోడ్ మూలములుపు వద్ద గల లయన్స్ క్లబ్ ఫౌండర్ లయన్ మెల్విన్ జోన్స్ విగ్రహం వద్ద లయన్ ఎలిమిల్ల ఉషాకిరణ్ ఆర్థిక సహకారంతో సుమారు 15వేలతో ఖర్చుతో నూతనంగా నిర్మించిన స్టీల్ రైలింగ్‌ను ప్రారంభించడం జరిగింది. అనంతరం నిరుపేదల అవసరార్థం వారికి చలి నుండి రక్షణ కొరకు దుప్పట్లు, బ్రెడ్, బిస్కట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వనపర్తి రమ్యచంద్రమోహన్, కుందారపు ప్రేమలతమహేందర్, కొండబత్తిని రాధికృష్ణ, జిల్లా నాయకులు వెంకటరమణరెడ్డి, నారాయణరావు, దిలీప్‌రావు, చంద్రప్రకాశ్, ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, ఎలిమిల్ల ఉషాకిరణ్, పోతని ప్రవీణ్, పోతని శ్రీలత, చాప కిశోర్, దండంరాజ్ స్వరాజ్, శివశ్రీనివాస్, అల్లాడి శోభ, లక్ష్మారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన వెన్కెపల్లి విద్యార్థిని

సైదాపూర్, ప్రభాత వార్త:

జిల్లా స్థాయి ప్రతిభా పోటీల్లో మండల కేంద్రంలోని వెన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని జోడు అంజలి ప్రతిభ చాటింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మానవ జీవితంపై ప్రకృతి ప్రభావం అనే అంశంపై సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో మండల ప్రథమ స్థాయిలో ప్రతిభ చాటగా గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కాగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం, బహుమతి, నగదు పారితోషికం, మెమొంటో అందజేశారు. విద్యార్థిని అంజలితో పాటు పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నర్మేట రఘు రాములును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



## ఆకునూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం

పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి




సైదాపూర్, ప్రభాత వార్త:

మాజీ భారత ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ కు పిల్లలంటే ఎనలేని ప్రేమ అని అందుకే నెహ్రూ పుట్టిన రోజును స్వయం పరిపాలన దినోత్సవంగా జరుపుకుంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి అన్నారు. మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకుని కొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి మాట్లాడుతూ.... విద్యార్థుల క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్, బైరి సుధాకర్, గూడూరి రవీందర్ రెడ్డి, శాంత కుమార్ సింగ్, గోదారి సమ్మయ్య, భక్తు రాజ్ కుమార్, పోగుల విజయ్ కుమార్, గుడెల్లి అంబిక, చిగుర్ల రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని 25వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్ సతీమణి దీప్తి, 16వ వార్డుల్లో కౌన్సిలర్ బలిజ పద్మరాజరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలోకి ప్రతి ఓటరు కలుస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారన్నారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులే సంజయ్‌ను గెలిపిస్తాయన్నారు. ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే నాయకుడు సంజయ్‌ని తెలిపారు. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను ప్రజలు నమ్మి మోసపోకూడదన్నారు. ఈ ఎన్నికల్లో సంజయ్ గెలుపు ఖాయమని ప్రజలంతా కారు గుర్తుకే ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, కౌన్సిలర్స్ యాటం పద్మ, ఆడెపు కమల, పుప్పాల ఉమాదేవి, అన్వర్, యూత్ పట్టణ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్ , నాయకులు కరుణాకర్, వేణుగోపాల్, యాటం కృష్ణంరాజు, చిన్నయ్య, సురేష్, వెంకటేష్, శోభన్, సత్తయ్య, గంగనర్సయ్య, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కళోత్సవ పోటీల్లో విద్యార్థినీ ప్రతిభ




రాయికల్, ప్రభాతవార్త

ఈ నెల 25న నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కళోత్సవాలు పోటీలలో ఉప్పుమడుగు గ్రామంలోని కేజీబీవీలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థినీ జంగ సాహిత్య స్వదేశీ బొమ్మల తయారీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి సాధించింది. ప్రతిభ కనబర్చిన విద్యార్థినీని ప్రత్యేక అధికారిణి శోభారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

## మల్యాలలో బిఎస్ఎఫ్ బలగాలతో పోలీసు కవాతు

మల్యాల, ప్రభాత వార్త:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి భయభ్రాంతులకు ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు ఓటింగ్ లో పాల్గొనాలని, ఇందుకు పూర్తి కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల డిఎస్పి వెంకటస్వామి అన్నారు. గురువారం మల్యాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నుండి ప్రధాన రోడ్డు మీదుగా బిఎస్ఎఫ్ బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వాగ్దేవి పాఠశాలల విద్యార్థులు బిఎస్ఎఫ్ జవాన్లకు స్వాగతం పలికి కవాతులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, ఎస్ఐలు తీగల అశోక్, కుమారస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణ అందరి బాధ్యత

## ప్రజాస్వామ్య పరిరక్షనే సీనియర్ సిటిజన్స్ కర్తవ్యం

## ఓటు హక్కుపై సీనియర్ సిటిజన్స్ మనోగతం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ప్రజల్లో చైతన్యం రావాలని నియోజకవర్గాల అభివృద్ధి ఓటుతోనే సాధ్యమని,ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ కర్తవ్యంగా భావించాలని సీనియర్ సిటిజన్లు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.ఓటు అనే వజ్రాయుధంతోనే సమర్థుడు,సేవాభావం కలిగిన వ్యక్తిని ప్రజా ప్రతినిధిగా పట్టం కట్టాలి.ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలని వారు సూచిస్తున్నారు.శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పలువురు సీనియర్ సిటిజన్స్ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

**వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం హర్షణీయం**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా 80 ఏళ్ల పైబడిన వయోవృద్ధులకు, నడువలేని దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించడం పట్ల మా అసోసియేషన్ తరపున ఎన్నికల కమిషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాము.జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు చేశారు.మా అసోసియేషన్ ప్రతినిధులు ఆ వృద్ధుల,దివ్యాంగుల ఇంటింటా ఓటు హక్కు వినియోగంపై ప్రచారం చేశాం.ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. యువ శక్తికి ప్రధాన్యం ఇవ్వాలి.



**ఫిరాయింపుదార్లపై చర్యలుండాలి**

**సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,జగిత్యాల**

గెలిచిన తర్వాత పార్టీలు ఫిరాయించే వారిపై చర్యలు ఉండాలని, వారి స్వార్థం కోసం పార్టీలు మారుతూ ఎలాంటి అభివృద్ధి చేయక మళ్లీ పోటీకి దిగేనాయకుల పట్ల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి.

**సేవాభావం కలిగిన వ్యక్తికే ప్రాధాన్యం ఇవ్వాలి**

ఓటు అనే వజ్రాయుధం ఉపయోగించుకొని ప్రలోభాలకు లొంగకుండా సమర్థుడు ,సేవాభావంతో మెలిగే అభ్యర్థినే ఎన్నుకోవడం సరైనది. అసమర్థులకు అభివృద్ధి చేయనివారికి అవకాశం ఇవ్వొద్దు.

**నేరచరితులకు అవకాశం ఇవ్వొద్దు**

కుల మతాలకు అతీతంగా ప్రజలకు దిశా నిర్దేశం చేసే పాలకులే మాకు కావాలి.పాలకుల్లో మార్పు వస్తేనే ప్రజల్లో మార్పు వస్తుంది.నేర చరితులకు అవకాశం ఇవ్వొద్దు.





# అవయవ దానం సామాజిక బాధ్యత

**-60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్**

**ప్రభాతవార్త- సుబేదారి:**
అవయవ దానం సామాజిక బాధ్యతని 60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ భాస్కర్ అన్నారు. బుధవారం హనుమకొం కాలోజి సెంటర్ సమీపంలో ఉన్న యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కిడ్నీడతో బాధపడే రోగులు డయాలసిస్ చేసుకునే బదులు కిడ్నీ మార్పిడి చేసుకోవడం శ్రేష్టమని ఆయన సూచించారు. అవయమ దానం మానవ జన్మలో అతి పుణ్యమైన దానంగా ఆయన అభివర్ణిఇంచారు. బ్రతికిన వ్యక్తులే కాక చనిపోయిన వ్యక్తుల నుండి కూడా అవసరమయ్యే అవయవాలు ఇతర వ్యక్తులకు ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. డయాలసిస్ పేరుతో వేల రూపాయలు ఖర్చు చేసే కంటే కుటుంబ సభ్యుల్లో కానీ ఇతర వ్యక్తుల్లో ఎవరైనా దాతలు కిడ్నీ దానం చేస్తే సదరు వ్యక్తికి మరో జన్మను ఇచ్చిన వారమవతూమని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని డయాలసిస్ బాధితుడు కిడ్నీ మార్పిడి బాధితులతో పాటు గుండె జబ్బుల భారిన పడిన బాధితులకు చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ వందల మంది రోగులకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి టెస్టులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా.దశరథ్ అంజనేయులు, మార్కెట్ విభాగం తదితరులు పాల్గొన్నారు.



# జంపింగ్ జపాంగ్

**-రోజుకో పార్టీ మారుస్తున్న నాయకులు**

**-పార్టీ ఫిరాయింపులకు ప్యాకేజీ సమర్పించుకుంటున్న నేతలు**

**(పరకాల- ప్రభాతవార్త)**
నమ్మిన సిద్ధాంతాలు..రాజకీయ విలువలు.. ఆత్మాభిమానంతో కూడుకున్న దృక్పథాన్ని రాజకీయ నాయకులు వదిలేస్తున్నారు. స్వలాభం,అధికారం,డబ్బే పరమావధిగా పార్టీలు మార్చుతూ తమ వ్యక్తిగత విలువలను దిగజార్చుకుంటున్నారు.కప్పల తక్కెడను మరిపిస్తూ రోజుకొక పార్టీలోకి జంప్ అవుతున్నారు.సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ ఫిరాయింపులు కొనసాగుతున్నాయి.నెల రోజుల వ్యవధిలో సుమారు మూడు నుంచి ఐదు వేల మంది పార్టీలు మార్చారు.సేవా దృక్పథంతో రాజకీయాల్లోఉన్నామంటూనే అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ మార్చాలని ఏనాడు ఆలోచన చేయని నాయకులు ఎన్నికల నేపథ్యంలో వ్యక్తిగత లబ్ధికే పెద్దపీట వేస్తూ పార్టీలను ఫిరాయిస్తున్నారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీలు మార్చుతున్న నాయకులకు తెలంగాణ నినాదం ఒక కారణంగా మారింది.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడిన రోజుల్లో,తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర ఏర్పాటు కాంక్షను తమ శరీరాన్ని కాల్చుకొని ఆత్మబలిదానం చేసిన సందార్భల్లో సమైక్యవాద పార్టీలను వీడాలని,పార్టీ మార్చాలని ఆలోచన కూడా చేయని పలువురు నాయకులు ప్రస్తుతం తెలంగాణ నినాదాన్ని భుజాన వేసుకొని పార్టీలు ఫిరాయిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించిన ఉద్యమ పార్టీ అయిన బిఆర్ఎస్‌లో చేరుతుంటే నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలపడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరామని మరి కొందరు అంటున్నారు.ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చేసిన పార్టీ కోసం పార్టీలు మారుస్తున్నామని నాయకులు ప్రకటించినా ప్రజలు వాస్తవ పరిస్థితులను నమ్మే పరిస్థితుల్లో మాత్రం లేరు.మరికొందరు నాయకులైతే పొద్దున ఒక పార్టీలో,మధ్యాహ్నం ఒక పార్టీలో,రాత్రికి ఒక పార్టీలో తిరుగుతూ హల్ చల్ చేస్తున్నారు. పట్టణాల్లో గ్రామాల్లో నాయకులు చెప్పిన వారికే ఓటు వేయాలనే పరిస్థితులు కనిపించవు కాని నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటే గ్రామాల్లో ఇక చర్చ ప్రారంభమవుతుందన్న ఆలోచనతో పలు పార్టీల నాయకులు ఇలా కప్పదాట్లు వేస్తున్న నాయకులకు ప్యాకేజీలు సమర్పించుకుంటున్నారు.డబ్బులు,పదవులు ఎరవేసుకుంటూ ఆపరేషన్ ఆకర్ష్ నిర్వహిస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీల్లో రోజు వందల సంఖ్యలో నాయకులు చేరుతున్నట్లు ఆయా పార్టీల నాయకులు ప్రకటించుకుంటు న్నారు.ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేసి వ్యక్తిగత లబ్ధి కోసమే పార్టీలు మారుస్తున్న నాయకుల తీరును ప్రజలు ఒక కంట కనిపెడుతూనే ఉన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత బలమైన ఆయుధమైన ఓటుతో ఇలాంటి నాయకులకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతున్నారు.

# జగిత్యాల వార్త



## స్తంభంపెల్లి చెరువులోకి చేప పిల్లలు విడుదల



**వెల్గటూర్,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపెల్లి గ్రామ శివారులో గల పెద్ద చెరువులో సమీకృత మత్స్య అభివృద్ధి పథకంలో భాగంగా 2 లక్షల చేప పిల్లలను మత్స్యశాఖ అధికారులు గురువారం వదిలారు.ఈ సందర్భంగా డిఎఫ్ఓ దామోదర్ మాట్లాడుతూ మత్స్యకారుల వలసలను నివారించేందుకు కోసం ప్రభుత్వం చేప,రొయ్య పిల్లలను ఉచితంగా పోషిస్తుందని అన్నారు.రెండు నెలల క్రితం జగిత్యాల జిల్లాలో 16 చెరువులను గుర్తించి,20 లక్షల రొయ్య పిల్లలను పోసినట్లు తెలిపారు.జిల్లాలో ఎంపిక చేయబడిన చెరువులు,కుంటలల్లో చేప పిల్లలను పోస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు గంగాధర్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగుల రాజయ్య,ఉపాధ్యాక్షుడు గుమ్ముల గంగయ్య,డైరెక్టర్లు నాగుల రమేష్,సభ్యులు నాగుల రాజమల్లు,రమేష్,రాజయ్య,విజయ్,కిరణ్,అజయ్,వెంకయ్య,మంగిలిపల్లి రాజయ్య, పోషమల్లు, నాగుల భీమయ్య, గుమ్ముల రామన్న, వెంకయ్య, రాజయ్య, లింగయ్య, చిలుకయ్య, రమేష్, రామన్న, రాజయ్య, నరేష్, రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ విద్యార్థుల ఔదార్యం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
జగిత్యాల చిలుకవాడలో గల గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎండిఎచ్‌డబ్ల్యూఎస్ అనాథ పిల్లల ఆశ్రమానికి విరాళాలు సేకరించి రూపాయలు రూ.10,500/- అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తాటిపాముల శ్రీనివాస్,అనాదాశ్రమ ప్రతినిధులు,అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఇరువురి పేద కుటుంబాలకు సాయం

**ధర్మపురి,ప్రభాతవార్త :**
ధర్మపురి మండలం పెద్ద నక్కలపేట,దంతాపూర్ గ్రామాలకు చెందిన ఇరువురి పేద కుటుంబాలకు నక్కలపేట గ్రామానికి చెందిన నేతకాని సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు గంజాయిల చంద్రకాంత్ గురువారం కొంత సాయం అందించారు.దంతాపూర్ గ్రామానికి చెందిన నల్లూరి రామచంద్రం,నక్కలపేట గ్రామానికి చెందిన తాళ్లపెల్లి మణమ్మలు అనారోగ్యంతో మరణించగా వీరి కుటుంబ సభ్యులు పేదరికంతో ఇబ్బంది పడుతుండగా చంద్రకాంత్ స్పందించి వీరికి నిత్యవసర సరుకులతో పాటు రూ.4 వేలు సాయం అందించారు.



# రాజకీయ పార్టీలతో ఎన్నికల పరిశీలకుల సమావేశం

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో వివిధ పార్టీల ఉపసంహరణ అనంతరం పోటీ చేయుచున్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు మరియు, వారి ఏజెంట్స్‌తో ఎన్నికల ఖర్చుల పరిశీలకులు అమీత్, ప్రతాప్‌సింగ్, ఐఆర్ఎస్, సాధారణ ఎన్నికల పరిశీలకులు షణ్ముగరాజన్, ఐఆర్ఎస్, పోలీసుల పరిశీలకులు, రాజేష్‌కుమార్, ఐపీ ఎస్‌లు, నర్సంపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం నర్సంపేట రిటర్నింగ్ అధికారి కే.కృష్ణవేణి అధ్యక్షతన పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వాహణ, నియమావళిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో పొలిటికల్ పార్టీ అభ్యర్థులు సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు సువిధ యాప్ ద్వారా ఎన్నికల అనుమతులు ఎలా చేయాలి అనే విషయాలను ఈ సమీక్షలో వివిధ పార్టీల ప్రతినిధులకు, ఏజెంట్లకు వివరించడం జరిగింది. పొలిటికల్ పార్టీలు ప్రతి అభ్యర్థి ఎన్నికల పరిశీలకులు నిర్దేశించిన తేదిలలో అనగా నవంబర్ 18, 22, 27 లందు వారు ఖాతాలను పరిశీలించుటకు గాను ఏ, బి, సీ మూడు రిజిస్టర్లను ఒరిజనల్ రశీదులు, ఒక జత జిరాక్స్ ప్రతులతో పరిశీలకులు నిర్దేశించిన తేదిలలో ఉదయం 10.30గంటలకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హాజరు కావాలని ఈ సమావేశం ద్వారా తెలియపరిచారు. ఈ సమావేశంలో ఏఆర్వో విశ్వప్రసాద్, జిల్లా ఎన్నికల వ్యవసాయ పరిశీలకులు సంజీవరెడ్డి, జడ్పిసీఈవో రాంరెడ్డి, సహాయ ఖర్చుల అధికారి శ్రీనివాస్, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా అవగాహన కల్పించాలి

**దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ఇబ్బంది పడకుండా దగ్గరలో ఉన్న దావఖానను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. వంద శాతం చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు పడేవిధంగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం, మందులు, ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తుందన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, సీహెచ్‌వో సలోమి, మంజుల పాల్గొన్నారు.



## పీజీతండా గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన



**దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని పీజీతండా గ్రామపంచాయతీ రికార్డులను జిల్లా పంచాయతీ అధికారి కల్పన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ రికార్డులను పూర్తి స్థాయిలో రాయాలన్నారు. డ్రైనేజి పల్లె ప్రకృతి వనం, వర్మికంపోస్టునును పరిశీలించారు. రైతులకు భూసారం పెంపుకోసం వర్మికంపోస్టును వాడాలన్నారు. డ్రైనేజీ కాల్వను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామాల్లో ఇంటిపన్నులు, ఇంటి నల్లా పన్నులు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నర్సంపేట బరిలో 16మంది అభ్యర్థులు

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

రాభోయే శాసన సభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి 16 మంది అభ్యర్థులు భరిలో నిలిచారు. నామినేషన్ల అనంతరం పరిశీలన ఉపసంహరణల తర్వాత 16మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు. వీరిలో భారతీయ జనతా పార్టీ తరుపున కంబంపాటి ప్రతాప్, బిఎస్పి పార్టీ తరుపున గుండాల మదన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ తరుపున దొంతిమాధవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ తరుపున పెద్ది సుదర్శన్‌రెడ్డి, జనశంకరావం పార్టీ తరుపున ఆరెల్లి లత, అలియన్స్ ఆఫ్ డెమోక్రసీ రాఫార్మ్‌పార్టీ తరుపున గోనె యువరాజు, ధర్మసమాజ్ పార్టీ తరుపున బానోతు శ్రీనివాస్, యుగతులసి తరుపున గుండెబోయిన రమేష్, ఎంసిపిఐయు పార్టీ తరుపున పెద్దారపు రమేష్, భారత చైతన్య యువజన పార్టీ తరుపున గుండ్రాతి వీరస్వామిలు భరిలో నిలువగా స్వతంత్రులుగా ఇమ్మడి చిన్నికృష్ణయాదవ్, పెంచాల శ్రీనివాస్, మొగిళి ప్రతాప్‌రెడ్డి, బానోతు ప్రేమ్‌లాల, పాశబోయిన శ్రీనివాస్‌యాదవ్, మొగిళిచర్ల సందీప్‌లు నిలిచారు వీరికి ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించారు.

## రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలల్లో బిఆర్ఎస్ బిజెపిలను ఓడించండి



**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలెను ఓడించాలని రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళీసర్, హైకోర్టు జస్టిస్ చంద్రమకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య యాత్రను రాష్ట్ర వ్యాప్తంగా జరుగు బస్సు జాతాల్లో భాగంగా నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్ గెస్ట్ హౌస్ సెంటర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సమిష్టి పోరాటాలు త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ కేసిఆర్ ప్రభుత్వం ప్రజల సమిష్టి ప్రయోజనాలను, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ఆకాంక్షలను పూర్తిగా తుంగలలో తొక్కింది. నాటి తెలంగాణ ఉద్యమ లక్ష్యం, ప్రజల ఆకాంక్షల నేపథ్యంలో నేటి తెలంగాణ పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలకు బిఆర్ఎస్ పరిపాలనలో అంతులేని విద్రోహం జరిగిందన్నారు. కేంద్రంలో మోడి బిజెపి నియంత విధానాలను, బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ ఆధునిక రాచరిక అవినీతి పరిపాలనను తెలంగాణ ప్రజలు కలిసికట్టుగా తరస్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడి జరగభోయే ఎన్నికలలో టిఆర్ఎస్ బిజెపిలను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వినయకర్‌రెడ్డి, హన్మేష్, పద్మజ, శంకర్, మోడెం మల్లేషం, పైడి స్వరూప, నిర్మల, సంధ్య, సౌజన్య, రాములు, గౌస్, మోడెమ్, శ్రీలత, ఈరెల్లి రాంచందర్, కొత్తపల్లి రవి, నర్సింహరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## పెద్దికి మద్దతుగా ఎన్ఆర్ఐ ప్రచారం



**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ నాయకలు శానబోయిన రాజ్‌కుమార్, పిన్నా భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ఫిల్మ్‌డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ యూకే వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కుర్మాచలం, ఎన్ఆర్ఐ యూఎస్ఏ అడ్వైజరీ బోర్డు చైర్మన్ తన్నీరు మహేష్‌లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖండంతరాలు దాటినా మేము తెలంగాణ ప్రాంత బిడ్డలమని, ఈ ప్రాంత అస్తిత్వాన్ని కాపాడే ఏకైక నాయకత్వం కేసిఆర్ ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా కేసిఆర్ పరిపాలన సాగించారు. దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రం బాగుండాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. కేసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. నర్సంపేటలో పెద్ది అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షులు నవీన్‌రెడ్డి, ఎన్నారై బిఆర్ఎస్ యూఎస్ఎస్ పిన్నా భాస్కర్, బిందులత,, ఎన్నారై బిఆర్ఎస్ యూకే కడుదుల రత్నాకర్, గొట్టెముక్కుల సతీష్‌రెడ్డి, మధుయాదవ్, శానబోయిన రాజ్‌కుమార్, బిఆర్ఎస్ ఆస్ట్రేలియా కోరబోయిన విజయ్, సాంబరాజు, విజేందర్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23వ మండల పూజ మహోత్సవ మహాన్నదానాలు ప్రారంభం



**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

పట్టణంలోని ధర్మశాస్త్ర అయ్య ప్పదేవాలయ ప్రాంగణంలో ఆలయసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ్‌శంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవ మహాఅన్నదానాలు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కీర్తిశేషులు రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో అయ్యప్ప దేవాలయంలో ఇలాంటి సేవలు అందించే అదృష్టం అయ్యప్ప భక్తులు, స్థల దాతలు మహారాజ పోషకులు, రాజపోషకులు అన్నదాతలు నిత్య పూజ దాతలు, మాలదర స్వాములు ప్రోత్సాహమే సహకరించలని కోరుతూ రాష్ట్ర జిల్లా, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారిచ్చే మహాన్నదాన మొదటి రోజు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, తోట సంపత్‌కుమార్, గోనెల రవీందర్, తక్కల్లపల్లి యుగేందర్‌రావు, దేవుని అంజయ్య, ఇరుకు కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టుల దీక్షలు

**వెంకటాపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని జర్నలిస్టులు పాలంపేట రామప్పలో ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వాలని దీక్షలు కొనసాగిస్తున్నారు. వారికి మద్ధతుగా ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్ జర్నలిస్టులకు మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకంగా వ్యవహరించారని, వారికి ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు బేతి సతీష్, రంగిశెట్టి రాజేందర్, పాల్గొన్నారు.

# ములుగులో ఐటి కంపెనీ ఏర్పాటుకు కృషిచేస్తా

**ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటు ద్వారా జిల్లాలో యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తా**

**బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**



**ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. గోవిందరావుపేట మండలంలోని ఫ్రూట్ ఫాం, సోమలగడ్డ, రంగాపూర్, బాలాజీ నగర్, చంద్రి గూడెం, పాపయ్యపల్లె, గాంధీనగర్, కోటగడ్డ, రాఘవపట్నం, ఇప్పలగడ్డ, మొద్దులగూడెం తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తానమని హామీ ఇచ్చారు. 20 ఏళ్లుగా ఈ ప్రాంతానికి సీతక్క చేసింది ఏమీ లేదని, సోషల్ మీడియాలో గుత్తికోయల జీవన స్థితిగతులు వివరిస్తూ ప్రచారం చేస్తూ వివిధ సంస్థల నుండి నిధులు పొందినట్లు ఆరోపించారు. ఆ డబ్బును దుర్వినియోగం చేసి, ఈ ఎన్నికల్లో ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, ములుగు జిల్లాలో అభివృద్ధికి అడ్డుకట్టగా నిలిచిన కాంగ్రెస్ పార్టీని ఓడించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎన్నికల గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఓట్ల కోసం వస్తున్నారని, 3 గంటలు మాత్రమే కరంటు చాలనే వారిని నిలదీయాలని సూచించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం సౌభాగ్య లక్ష్మీ కింద ప్రతి ఇంటికి రూ. 3 వేలు ఇచే ్చందుకు నిర్ణయించినట్లు ఆమె వెల్లడించారు. అసైన్ ్డ భూములకు పట్టాలు, భూమిపై పూర్తి హక్కు కల్పించడంతో పాటు, ఈ ఏరియాలోని గిరిజనేతరులకు పోడు పట్టా ్టలందించేందుకు కృషి చేస్తానని అన్నారు. దివంగత మంత్రి చందూలాల్ తనయుడు ధరంసింగ్ మాట్లాడుతూ తమ నాన్న చనిపోయేంత వరకు బిఆర్ఎస్ పార్టీలోనే ఉనా ్నరని, తన అన్న ప్రహ్లాద్ పార్టీకి మోసం చేసి, తన స్వార్థం కోసం బిజెపి నుండి పోటీ చేస్తున్నారని తెలిపారు. చందూలాల్ ఆశయ సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని అన్నారు. ఈ ప్రచారంలో గోవిందరావుపేట మండల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఆశ్రమ స్కూళ్ల నిర్వహణ..?

**-పౌష్టికాహారాన్ని పట్టించుకోని నిర్వహకులు -వర్కర్‌లు పెట్టిందే తిని ఆకలి తీర్చుకుంటున్న విద్యార్థులు -పత్రికల్లో వచ్చినా పట్టించుకోని ఐటిడిఏ -ఏనాడైనా ఆశ్రమ స్కూళ్ళను సందర్శించారా ..? -ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులు**





**మేడారం, ప్రభాతవార్త :** ఏజెన్సీ లో నడుస్తున్న ఆశ్రమ స్కూళ్ళు అధ్వానంగా మారాయని ఆరోపణలు వస్తున్నాయి. ఆదివాసీ విద్యార్థులు బాగుపడేందుకు ఏర్పాటు చేసిన ఆశ్రమ స్కూళ్ళ నిర్వహణ ఏ మాత్రం బాగుపడడం లేదని విమర్శలు వస్తున్నాయి. మారుమూల గ్రామాల నుండి వచ్చి ఆశ్రమ స్కూళ్ళలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన తిండిపెట్టి మెరుగైన వైద్యం అందించి చక్కటి విద్యాభోధన చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను మంజూరు చేస్తుంది. ఏటూరునాగారంలోని ఐటిడిఏ ద్వారా దీని పరిధిలో పనిచేస్తున్నా ప్రతి మండలంలోని ఆశ్రమ హై స్కూళ్ళకు విద్యార్థుల కోసం నాణ్యమైన వంట సరుకులను పంపిస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు రుచికరమైన భోజనం వండిపెట్టాల్సి న బాధ్యత నిర్వహకులపై ఉందంటున్నారు. కానీ నిర్వహకులు మాత్రం పట్టి పట్టనట్లుగా వంట వర్కర్లపైనే వదిలేసి వీళ్ల పని వీళ్ళు చూసుకుంటున్నారు. ఉదాహరణకు తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట ఆశ్రమ స్కూళ్ళలో హెచ్.ఎం, వార్డెన్ నాలుగు రోజులుగా రాకపోవడంతో వంటవర్కర్‌లే భోజనం సమకూర్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు మధ్యాహ్నం 12 గంటల సమయంలో వంట షెడ్డు వద్దకు వెళ్ళగా విద్యార్థులు నీళ్ళ చారుతోనే భోజనం తింటున్నారు. ఇదేమిటని అడిగితే కూర అయిపోయిందని హెడ్మాష్టర్ చెప్పిన వరకే తాము పెడుతున్నామని గ్రామస్తులకు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఈ విషయం ఐటిడిఏ విద్యావిభాగం అధికారులకు తెలిసింది. ఏ మాత్రం స్పందించలేదు. ఇదిలా ఉండగా మిగతా కొన్ని స్కూళ్ళలో సైతం నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఆశ్రమ స్కూళ్ళే కాకుండా గిరిజన హస్టల్స్ ను సైతం అదే బాటలో నడుస్తూ పిల్లలు తినే ఆహారాన్ని పట్టించుకోవడం లేదు. సరైన విద్యాబోధన కూడా అరకొరగానే నడిపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి లేదా ఐటిడిఏ పీవో ఆశ్రమ స్కూల్‌లను సందర్శించినట్లు అయితే విద్యార్థులకు పెట్టే ఆహారం ఏ విధంగా ఉందో తెలుస్తుందంటున్నారు. మండల కేంద్రంలో ఉన్న కొన్ని స్కూళ్ళు మాత్రమే ఈ విధంగా నడుస్తే అడవిలో నడుస్తున్న కాల్వపెల్లి, పోచాపురం, కొడిశెల, కాటాపురం, ఈ స్కూళ్ళ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో తెలుస్తుందంటున్నారు. మిగతా మండలాలలో సైతం విద్యార్థులు తినే తిండి రుచికరంగా పెట్టట్లేదని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో బీర్సా ముండా జయంతి వేడుకలు



**మంగపేట రూరల్,ప్రభాతవార్త:** వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా మంగపేట మండలంలో కోమటిపల్లి, వాగోడ్డుగూడెంలో భగవాన్ బీర్సా ముండా జయంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన అధికారులు ప్రాంత సంఘటన మంత్రి వేముక ఆంజనేయులు, జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాంత సంఘటన మంత్రి భగవాన్ బీర్సా ముండా గిరిజన వీరుడు మొట్ట మొదటి స్వాతంత్ర సమర యోధుడు, దేశం కోసం, హక్కుల కోసం, చట్టాలు కోసం పోరాడి సాధించిన విజయాలు గురించి మార్గదర్శనం చెయ్యడం జరిగింది. అలాగే గిరిజన మహిళలు కోసం రెండు గ్రామాల్లో మండల అధ్యక్షులు గంగా ప్రసాద్ కుట్టు మిషన్ కేంద్రాలు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ ప్రముఖ్ చౌలం సాయిబాబు, మండల ప్రముఖ్ పోలెబోయిన రత్నకుమారి, కుల పెద్దలు సున్నం బుజ్జింగ రావు, సున్నం నాగమ్మ, గట్టిపల్లి రత్తమ్మ, సున్నం సుభద్ర, కమిటీ అధ్యక్షురాలు వట్టం లక్ష్మీ, కార్యదర్శి భారతి, క్రీడా ప్రముఖ సోయం ప్రసాద్, జార సాంబశివరావు, ఏకోపద్యాయ ఆచార్య జార ఝాన్సీ, యువకులు అర్జున్, రమేష్, నవీన్, కుట్టు మిషన్ ట్రైనర్ సున్నం భవాని తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**మల్హార్‌రావు, నవంబర్ 16, ప్రభాతవార్త** మండలంలోని మల్లంపల్లి గ్రామంలో పోలీంగ్ కేంద్రాలను కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుడదని, ఎలాంటి గొడవలు చేయకుండా, శాంతి భద్రతలకు ఆటంకం కలుగకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఏదైనా గొడవలు జరిగినట్లయితే పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు. కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభ



**మల్హార్‌రావు, నవంబర్ 16, ప్రభాతవార్త** కాటారం మార్కెట్ కమిటీ పరిధిలో గల కొండంపేట గ్రామంలోని రుద్ర జిన్నింగ్ మిల్లులో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. రైతులు పండించిన పత్తిని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.7020కు సీసీఐ కొనుగోలు చేస్తుందని తెలిపారు. దళారులను నమ్మి తక్కువ ధరకు పత్తిని విక్రయించ వద్దని సూచించారు. పత్తి సీసీఐకి అమ్మదల్చిన రైతులు ముందుగా కొనుగోలు కేంద్రానికి ఆధార్ కార్డుతో వచ్చి నమోదు చేసుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సీసీఐ సెంటర్ ఇంచార్జ్ అభయ్ ప్రతాప్ సింగ్, మిల్లు యజమాని సాగర్ రెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎండి లా షరీఫ్, సిబ్బంది పంతకాని మల్లిఖార్జున్, సత్యం, సలీం, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పర్వతగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో గురువారం పిఏసిఎస్ పర్వతగిరి సంఘం పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం సీఈఓ సిహెచ్.సురేష్ చేతుల మీదుగా ప్రారంభించినైనది.సీకే తండా, మూడు తండా, ముంజులకుంట తండ, బూరుగు మల్ల మరియు పెద్దతండ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుజూరాబాద్‌లో గన్‌కల్చర్ మారుస్తా

- రైతులు, వ్యాపారులు అభివృద్ధి..

నిరుద్యోగ యువతకు ఉపాధి నా బాధ్యత.. కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్





**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త :** రాష్ట్రంలో, కేంద్రంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని, అంతర్గత రహస్య ఒప్పందాలతో ప్రజలను మోసం చేస్తు, అధికారం కోసం వెంపర్లాడుతున్నారని, వారి చీకటి ఒప్పందాలను రాష్ట్ర ప్రజలు ఎప్పుడు గుర్తించారని, ఆ రెండు పార్టీలను పాతరేసే రోజు నవంబర్ 30వ తారీఖు అని, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు రెండు పార్టీలపై ఘాటుగా విరుచుకుపడ్డారు. ఆ పార్టీల నాయకులు హామీలు ఇచ్చి మోసం చేస్తారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీ పథకాలను తప్పక అమలు చేస్తాం అని వొడితల ప్రణవ్ ప్రజలకు హామీ ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి, మడిపల్లి, అంకూషాపూర్, మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాముపల్లి, అంబాల, నేరెళ్ళ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ గురువారం సుడిగాలిలా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతూ గ్రామాగ్రామాన ఘన స్వాగతం పలికారు. కొత్తపల్లిలో కసుబోజుల వెంకన్న ఆద్వర్యంలో పెద్ద గజమాలను క్రేన్ సహకారంతో అభ్యర్థి ప్రణవ్ మెడలో వేసారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సొనియమ్మ తల్లిఅని, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆశిస్తే, ఒక్క కల్వకుంట్ల కుటుంబానికి మాత్రమే మేలు జరిగిందని, ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలు, నిరుద్యోగులు, వ్యవసాయ దారులతో ప్రభుత్వం దోపుచులాడుతుందన్నారు. నోటిఫికేషన్లు ఇవ్వడం, ప్రశ్నపత్రాలు లీక్ చేయడం, కోర్టులో కేసులు వేయించడం, వాటిని రద్దు చేయడం వంటి సంఘటనలతో 10సంవత్సరాలు కాలయాపన చేసిందని కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ తీవ్రంగా ఆరోపించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 20సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి ఏడుసార్లు గెలిచిన వ్యక్తి ఇయ్యాలా నియోజకవర్గ ప్రజలను మోసి చేసి, గజ్వేల్‌కు వెళ్లిపోయిన వ్యక్తి హుజురాబాద్ ప్రజలకు అవసరమా..? అని ప్రణవ్‌బాబు ప్రశ్నించారు. మరో వ్యక్తి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ది చేసి చూపేడుతా అంటున్నాడు. 10సంవత్సరాలు అధికారంలో ఉన్నది వాళ్లే కదా.. ఎందుకు చేయలేకపోయారో.. ప్రజలు ప్రశ్నించాలని ప్రణవ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉన్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫి, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యర్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో మద్యం షాపులను పెంచి ఆస్తులను కూడగట్టుకున్నారే తప్ప నిరుద్యోగుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ ఇంట్లో ఒక ఎమ్మెల్యే ఉన్నట్లే అని అన్నారు. యువతకు అండగా నిలిచి ఈగ కూడా వాలనివ్వకుండా ఉంటానని భరోసా కల్పించారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్ళు గడుస్తున్న హుజురాబాద్‌కు తట్టెడు మట్టి పోయలేని వ్యక్తి ఇక హుజురాబాద్‌కు అవసరంలేదన్నారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ లో రౌడీయిజం, అరాచకాలు, గన్ కల్చర్ పెరిగిపోయిందని అన్నారు. వ్యాపారులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. వ్యాపారులకు స్వేచ్ఛ ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వ్యాపారులకు అండగా ఉంటూ వారి అభివృద్ధితో పాటు హుజురాబాద్ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వానికి ఎన్నికల్లో చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అరుకాల వీరేశలింగం, తుమ్మేటి సమ్మిరెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, గూడెపు సారంగపాణి, కసుబోజుల వెంకన్న, పూదరి రేణుక, మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, సీనియర్ నాయకులు తౌటం రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, దేశిని ఐలయ్యలతో పాటు గ్రామాగ్రామాన ప్రజలు వందలాదిగా తరలివచ్చారు.

## సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి మద్ధతుగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మధ్యాహ్నం ఒంటి గంటకు నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిధిగా సిఎం కేసీఆర్ హాజరుకానున్నారు. ప్రజా ఆశీర్వాద సభను బిఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కోరారు. భారీ బహిరంగ సభ ఏర్పాట్లను గురువారం హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ పరిశీలించారు. ప్రజా ఆశీర్వాద సభకు హాజరయ్యే నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లపై స్థానిక నాయకులతో సమీక్షించారు. మండలాల వారిగా వాహనాలలో వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వాహన పార్కింగ్ కు అవసరమైన ఏర్పాట్లను చేశామని అన్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం బాలుర హైస్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాహనాలకు పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వీణవంక మండలం నుండి వచ్చే వాహనాలకు కొత్త వ్యవసాయ మార్కెట్ లో పార్కింగ్ స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు సుమారు లక్ష మంది హాజరయ్యే అవకాశం ఉందని, అందుకు అవసరమైన ఏర్పాట్లపై తగు దృష్టి సారించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు సకాలంలో సభకు హాజరై ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలి

- దుద్దిళ్ల శ్రీనుబాబు



**మంథని - ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కాం గ్రెస్ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. బుధవారం రాత్రి మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ కాం గ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డారు. తెలంగాణ రా ష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ సాధనలో ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు పాత్ర చాలా కీలకంగా ఉందన్నారు. ఇంటికోక ఉద్యోగం ఇస్తానని చెప్పిన కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 2లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చేది కాం గ్రెస్ పార్టీనేననని పేదలకు అన్నివిదాలుగా న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మంథని నియోజకవర్గంలో కాం గ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించుకోవల్సిన భాద్యత ప్రతి ఒక్క కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తపైన ఉందన్నారు. ఈ సమావేశానికి యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్, ఎంపిపి కొండ శంకర్, ఒడ్నాల శ్రీనివాస్, అయిల ప్రసాద్, చొప్పరి సదానందం,, బూడిద శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ నేతృత్వంలోనే అన్ని వర్గాలకు సమన్యాయం

- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ ఏర్పాడ్డక సిఎం కెసిఆర్ బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి, పకడ్బందీగా అమలు చేస్తూ, ప్రజాధారణ చూరగొన్నారని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం స్థానిక తిలక్ నగర్‌లోని విశ్వం కమ్యూనిటీ హాల్‌లో రామగుండం కార్పొరేషన్ వైండింగ్ వర్ క్స అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం జరుగగా, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రామగుండం నియోజక వర్గంను కోట్లాది రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని ఆయన అన్నారు. వైండింగ్ అసోసియేషన్ కార్మికులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సహాయ, సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర ఏర్పాటులో భాగస్వామిగా నిలిచానని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలోపాల్గొనని వారు ఇప్పుడు రాష్ట్రం అభివృద్ధి చేస్తామని కల్లబొల్లి మాటలు చెబుతున్న కాంగ్రెస్, బిజెపి నాయకులకు ప్రజలు తగినబుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించచి అమలు చేస్తూ, పేదల పాలిట దేవుడిగా నిలిచారని ఆయన అన్నారు. ఎన్నికలు రాగానే దొంగ మొక్కులు మొక్కుతూ లేనిపోని వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాలు బుగ్గిపాలవుతాయని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆయా పార్టీల కుళ్లు, కుతంత్రాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిఎం కెసిఆర్ రుణం తీర్చుకోవాలని, ముచ్చటగా మూడవసారి కెసిఆర్‌ను సిఎం చేయాలని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలందరూ ఆశీర్వాదం అందించాలని అన్నారు. ఈ నెల 18వ తేదీన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మంత్రి కెటిఆర్ రోడ్‌షోలో ఈ ప్రాంత ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూడూరి కృష్ణమూర్తి, కుమార్, కమలాకర్, పిట్టల కొమురయ్య, తిరుపతి, శంకరమూర్తి, తౌటం శ్రీనివాస్, జంజిరాల సదానందం, జంగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ప్రశాంతమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికలు జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా, ఎన్నికలను ప్రభావితం చేసే, ప్రజలను ప్రలోభాలకు గురి చేసే మద్యం, డబ్బు, వస్తువుల అక్రమ రవాణాకు అవకాశం లేకుండా శాంతియుతంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన ముందస్తు భద్రత చర్యలలో భాగంగా రామగుండం పోలీస్‌కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్, లాడ్జ్‌లను, వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు విస్తృత స్థాయిలో వాహనాలు తనిఖీలు చేపడుతున్నారని రామగుండం సిపి రెమా రాజేశ్వరీ తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడటమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.

# నిబద్ధతతో విధులు నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో శత శాతం ఓటింగ్ జరిపించడంలో బూత్ స్థాయి అధికారులు వారికి కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చొప్పదండి నియోజకవర్గ స్థాయి, బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, రెవెన్యూ అధికారులతో ఓటర్ స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి బిఎల్ఓ వారి పోలింగ్ బూత్‌లను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, పోలింగ్‌కు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు అవగాహన పోస్టర్లను అతికించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నెంబర్, బిఎల్ఓ పేరు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. బిఎల్ఓలకు పోలింగ్ బూత్ వారిగా అందించిన ఓటర్ స్లిప్పులను జాగ్రత్తగా ఓటరుకు అందించాలని, ప్రతి కుటుంబానికి ఒక ఓటరుకు సలహాలు, సూచనలను తెలిపే గైడ్ అందించి, ఆ ఇంటి నుండి ఒక ఓటరు సంతకం లేదా వేలిముద్రను తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటర్లు పోలింగ్ రోజున వారికి ఇచ్చిన ఓటరు స్లిప్పులతో పాటు గుర్తించబడిన 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి పోలింగ్ కేంద్రానికి తెచ్చుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటర్లు తక్కువగా ఉండే చోట ఉన్న బిఎల్ఓలు వారి పని పూర్తయిన తరువాత ఓటర్లు ఎక్కువగా ఉండే బిఎల్ఓలకు సహాయాన్ని అందించాలని సూచించారు. ఓటరు స్లిప్పుల పంపిణీని రెండు నుండి మూడు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో కూలీ పనులకు వెళ్లే వారు ఇంటి వద్ద ఉండే సమయంలో వారికి స్లిప్పులను అందించేలా ప్రణాళికను రూపొందించుకోవాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీకి సంబంధించిన నివేదికను ప్రతిరోజు అందించాలని తెలిపారు. బిఎల్ఓల పనితీరును సూపర్వైజర్లు, సూపర్ వైజర్ల పనితీరును రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, జిల్లా స్థాయిలో ఆకస్మిక తనిఖీలను కూడా చేస్తానని తెలిపారు. చొప్పదండి రిటర్నింగ్ అధికారి, ఎసిఎల్బి ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రతి బిఎల్ఓ వారి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరు స్లిప్పుల పంపిణీకి ప్రణాళికను రూపొందించుకొని పకడ్బందీగా పనులు పూర్తి చేయాలని, ఎక్కడైన ఓటరు స్లిప్పులు గాని వారికి ఇచ్చిన రికార్డులు ఏవైన బయట పడేసినట్లు దృష్టికి వచ్చినట్లయితే వారిపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు కనీసం 400 మంది ఓటర్లకు స్లిప్పులను అందజేసేలా ప్రణాళికను రూపొందించుకోవాలని అన్నారు. ప్రతి బిఎల్ఓ సెక్టోరల్ అధికారులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ రెవెన్యూ అధికారులు, బిఎల్ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# డబల్‌బెడ్‌రూమ్ నిర్మాణంలో బిఆర్ఎస్ వైఫల్యం

**- డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అధిక మెజార్టీతో గెలిపించాలి**

**- కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రోహిత్‌రావు**



**మానకొండూర్, ప్రభాతవార్త :** డబల్‌బెడ్‌రూమ్ నిర్మాణం పనుల్లో బిఆర్ఎస్ పార్టీ వైఫల్యం చెందిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసి విలేకర్ల సమావేశంలో రోహిత్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు డబల్‌బెడ్‌రూమ్ పథకంలో ఎంతమందికి ఇండ్లు నిర్మించారో ప్రజలకు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలపాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి పల్లెల్లో ఇంద్రమ్మ పథకం ద్వారా వందలాది ఇండ్లు నిర్మించామన్నారు. పేదల బ్రతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమన్నారు. బిఆర్ఎస్, బిజేపీ పార్టీల హామీలను ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అధిక మెజార్టీతో ప్రజలు గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మండల నాయకులు చలిగంటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, బక్కరెడ్డి, కొండ్ర సురేష్, ఇర్ఫాన్, శ్రీనివాస్, మండల నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే 24గంటల కరెంట్ సాధ్యం

**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** బిఆర్ఎస్‌తోనే 24గంటల కరెంట్ సరఫరా సాధ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం పాల్గొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మహిళలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళహారతులు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద రోడ్‌షోలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతుల ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారాని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల గోస గుర్తించిన సిఎం కెసిఆర్ 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి రైతులకు అండగా నిలిచి ఇబ్బందులు తొలగించారాని గుర్తుకు చేశారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్ళు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, వితంతు, వృద్దాప్య, బీడీ పెన్షన్లు, రైతు భీమా, రైతు బంధు పథకంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు



బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు గుర్తుకు చేశారు. మరిన్ని సంక్షేమ పథకాలు మనం తెచ్చుకోవాలంటే కోరుట్లలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటేనే మనం ఇవన్ని సాధించుకోవచ్చని అందుకు ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌ని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాజాల భీమేశ్వరి జగన్‌రావు, జడ్పీటిసి కంఠం భారతి రమేష్, స్థానిక సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, ఎంపిటిసి తిమ్మని రాములు, కో ఆప్షన్ చిన్నారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల ఆదాయ పన్ను మాఫీ చేయిస్తాం

**- సింగరేణి కార్మికుల దీవెన యాత్రలో మక్కాన్‌సింగ్ హామీ**

**- 2వ గనిలో పండుగను మరపించిన కార్మికులు**

**- పాల్గొన్న ఐఎన్‌టియుసి, ఎఐటియుసి నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ బొగ్గు గనులలో పని చేసే కార్మికులకు దేశంలోని అత్యవసర సర్వీసుల క్రింద పని చేసే కార్మికులకు మినహాయిస్తున్న విధంగా సింగరేణి కార్మికులకు ఆదాయ పన్నును మాఫీ చేయిస్తామని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హామీ ఇచ్చారు. గురువారం ఆర్జీ 1 ఏరియా రెండవ గనిలో ఏర్పాటు చేసిన సింగరేణి కార్మిక దీవెన కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు కెసిఆర్ దొపిడీ పాలనలో విసిగిపోయారని, బిఆర్ఎస్ పార్టీని ఎప్పుడు బొంద పెడదామని చూస్తున్నారని అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో సింగరేణికార్మిక వర్గం వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ చేయి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్మికులను కోరారు. అలాగే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ దేశానికి వెలుగుల అందిస్తున్న సింగరేణి కార్మికులను కుదించి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్న బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో



ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఎఐటియుసి కార్యదర్శి కె.స్వామి పాల్గొని కార్మికుల ఓట్లు కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తుందనిప్రకటించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల ఆదాయ పన్ను మినహాయింపు చేస్తామని, కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని, దాంతో పాటుగా కార్మికుల శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలను తీసుకొస్తామని, వారితోపాటుగా ఐఎన్‌టియుసి నాయకులు, ఎఐటియుసి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, మహిళా కార్మికులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# అభివృద్ధికి పట్టం కట్టాలి

**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చేపట్టిన అభివృద్ధికి పట్టం కట్టాలని...నియోజకాభివృద్ధి కృషి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలంలో ప్రచార కార్యక్రమానికి గురువారం వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే డా.సంజయ్‌కు గదను బహూకరించారు. తదనంతరం జడ్పిచైర్‌పర్సన్ దావ వసంత, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన వారికి మండలంలోని మహిళలు బతుకమ్మలతో పాటు డప్పు చప్పుళ్లతో మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ నియోజకవర్గంలో కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన అభివృద్ధి, బిఆర్ఎస్ పథకాలు చూసిన ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి నా అన్నలాంటి వారైన డా.సంజయ్‌ను గెలిపిస్తారాని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో వరుసగా మూడో సారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యి రికార్డు సృష్టిస్తారన్నారు. ఎందుకంటే దక్షిణ భారతదేశంలో వరుసగా మూడు సార్లు సిఎం అయిన వారు ఎవరు లేరన్నారు. తెలంగాణాలో సిఎం కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళల్లా చూస్తూ పరిపాలన సాగిస్తున్నారాన్నారు. బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి కెసిఆర్ భీమా పథకాన్ని అమలు చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతారాని గతంలో కరెంట్, ఎరువులు, విత్తనాల కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసే వారమని గుర్తుకు చేశారు. ప్రస్తుతం రైతులకు ఆ పరిస్థితి లేదన్నారు. రైతులను ఆదుకున్న రైతు బంధు, రైతు భీమా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అండగా ఉన్నారాన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మహిళలకు సౌభాగ్యం పథకం నెలకు రూ.3వేలు, రూ.400లకే సిలిండర్ అందిస్తామన్నారు. మహిళలు బీడిలు చుట్టూతూ జీవనం కొనసాగిస్తూ వారిని దృష్టిలో పెట్టుకుని 2014 తరువాత వచ్చిన కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని సిఎం కోరినట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు గ్రామాలు ఏ విధంగా ఉన్నాయో...ఈ పది ఏళ్ళల్లో ఎంత అభివృద్ధి చెందిందో గుర్తించాలని సూచించారు. ఎక్కడెక్కడ మంచి ఎమ్మెల్యేలు ఉన్నారో అక్కడ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి జరిగాయన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సంజయన్న తన తండ్రి కెసిఆర్ ఆసుపత్రిలో ఉన్న సమయంలో కంటికి రెప్పలా చూసుకున్నారాని ఆయన ఎంత మంచివారో నాకు తెలుసాన్నారు. నా అన్న కెటిఆర్‌తో సమానంగా సంజయన్న అంత మంచివారాని ప్రజలకు సేవ చేయడానికి డాక్టర్ వృత్తిని పక్కన పెట్టి వచ్చిన సంజయన్నని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తూర్పు, పడమర నుండి ఇతర పార్టీల అభ్యర్థులు ఐదు ఏండ్లు ఎంపి పదవిలో ఉండి ఏ ఒక్క రోజు అభివృద్ధి పనులు చేయలేదని నాలుగు ఎన్నికల సమయంలో నిలబడి ఓడిపోయి మళ్ళీ ఎన్నికలు ఉన్నాయంటే వస్తారాని తెలిపారు. కరోనా సమయంలో ప్రజల కష్టాలు పడుతున్న రాని వారు ఇప్పుడు వచ్చి తప్పుడు కూతలు కూస్తూ గ్రామాల్లో వస్తే వారికి ఓటుతోనే సమాధానం చెప్పాలని ప్రజలనుకోరారు. నియోజకవర్గంలోని ప్రజలకు మరింత సేవ చేయడానికి వస్తున్న తనయుడు డా.సంజయ్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించడానికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# దేశంలో రైతు రుణమాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్

## మీ దయ... దండం... ఒక్కసారి అవకాశం ఇవ్వండి..

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి



**వీణవంక, ప్రభాత వార్త:**
దేశంలోనే రుణమాఫీ చేసి రైతుల మన్నలను పొందిన ఏకైక సిఎం కేసీఆర్ అని, రేపు జరుగబోయే ఎన్నికల్లో మీ దయా దండం.. ఒక్కసారి అవకాశం ఇవ్వండని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ప్రాధేయపడ్డారు. ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వీణవంక మండలం శ్రీరాములపేట, కోర్కల్, నర్సింహులపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి తన సతీమణి శాలినితో పాటు కుటుంబ సమేతంగా రాగా ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని 24 గంటల ఉచిత విద్యుత్, ఇంటింటికి మంచి నీరందించేందుకు మిషన్ భగీరథ, రైతుకు పెట్టుబడి సహాయం కింద రైతు బంధు, రుణమాఫీ, రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్రం కొనక పోయిన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. మేనమామ అందిస్తాడో లేదో కానీ కేసీఆర్ మేనమామ వలే ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి అంతేకాకుండా వృద్ధులకు, దివ్యాంగులకు, గీతా, చేనేత కార్మికులకు పింఛన్లు పెంచి అందించిందన్నారు. రేపు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే 400 లకు గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి పేరుతో ప్రతి మహిళకు నెలకు మూడు వేలు, ఆసరా పింఛన్లు 5000 లకు పెంపు, వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, అంతేకాకుండా కౌలు రైతులు, రైతులకు పెట్టుబడి సహాయం 16000లు, అన్నపూర్ణ పథకంతో సన్న బియ్యం లాంటి పథకాలు ప్రవేశపెడతామని అన్నారు. మీరే నా బలం, బలగమని, ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని వేడుకున్నాడు.

### కొంగుసాచి బిక్ష అడుగుతున్న... ఒక్కసారి అవకాశం ఇవ్వండి...

మీ బిడ్డగా కొంగుసాచి బిక్ష అడుగుతున్న ఒక్కసారి అవకాశం ఇవ్వండని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి సతీమణి గ్రామ ప్రజలను వేడుకుంది. కౌశిక్ రెడ్డి 15సంవత్సరాలుగా ప్రజా సేవలో ఉంటూ ప్రభుత్వం వచ్చిన పథకాలను ఇంటింటికి తిరిగి అందించాడు. అంతే కాకుండా మీ కష్టసుఖాల్లో పాలు పంచుకున్నారు. అన్నా అంటే నేనున్నానని అంటాడు, మీరు ఓటేసి గెలిపిస్తే నేను అభివృద్ధి పనులు చేయించడానికి భాగస్వామిని అవుతానని, రేపు జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకొంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధావా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బాలకిషన్ రావు, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచులు మర్రి వరలక్ష్మి స్వామి, ఎంపిటిసి సంగ స్వరూప సమ్మయ్య, నేతలు బొబ్బల సమ్మిరెడ్డి, మ్యాడగోని తిరుపతి, సంది సమ్మిరెడ్డి, కొలిపాక రాకేష్, పూదరి కృష్ణ, అంబాల రాజ్ కుమార్ తో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఈటలకు ఓటేస్తే మోసపోయి గోసపడతాం.. మాజీ టూరిజం చైర్మన్ గెల్లు

రెండు సంవత్సరాల క్రితం మీరు ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ ను గెలిపించి పంపిస్తే నియోజకవర్గానికి ఒక లక్ష రూపాయల నిధులు తేలేదని, ఈ లాంటి వ్యక్తికి ఓటేస్తే మోసపోయి గోసపడతామని మాజీ టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీరాములపేట, కోర్కల్, మల్లారెడ్డి పల్లి, నర్సింహుల పల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ ఈటలకు 6సార్లు ఎమ్మెల్యేగా, 2 సార్లు మంత్రిగా అవకాశం ఇచ్చిన కేసీఆర్ ద్రోహం చేసి బయటికి వెళ్ళిపోయాడు. మోడీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగాలు ఖాళీలు, బ్యాంకుల్లో ఖాళీగా ఉన్నాయి. ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలని కోరారు. ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎక్కడ చెప్పడం లేదన్నారు. కేసీఆర్‌ను ఓడిస్తానని అంటున్నాడు, కేసీఆర్ పై కక్ష పై కట్టి మాట్లాడుతున్న వ్యక్తి రైతు బంధు, రుణమాఫీ చేసింది ఇప్పిస్తారా... మూడోసారి సిఎం కేసీఆర్ కాబోతున్నాడు కనకు అందరూ కౌశిక్ రెడ్డి కారు గుర్తు ఓటు వేస్తే నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

# హుజూరాబాద్ వార్త

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజలు ప్రారంభం..

ఈనెల 16నుండి డిసెంబర్ 26వరకు మహోత్సవాలు..





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపరశబరిమలైగా పిలువబడే జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం ఘనంగా శ్రీ అయ్యప్పస్వామి మండల పూజ మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమాయ్యాయి. జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించి 25 సంవత్సరాలు పూర్తికావడంతో ఈ సారి ఆలయాన్ని సప్తవర్ణాలతో సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ గుడవర్తి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో గురు స్వాములు ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ఎల్లారెడ్డి గురుస్వామి, ఎనిమిండ్ల రాజేం ద్రప్రసాద్ గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా మండల పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5గంటలకు ఆలయంలో సుప్రభాత సేవ, దేవతమూర్తులకు విశేష అభిషేకంలు, అంకుర్పారణ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ద్వజరోహణం గావించారు. ఆశేశంగా తరలివచ్చిన మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు, దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మండపారాధన, ఆష్టోత్తర కలశపూజ, గణపతి, నవగ్రహా, జయదిహోమంలు, బలిహరణ, పుర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం అయ్యప్ప స్వామి మూల విగ్రహానికి నవవిధ అభిషేకంలు అష్టదశ, అష్టోత్తర, కలశ ఘటిభిషేకంలు, పూర్ణాహుతి, మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా ఆశీర్వచనంలు భక్తులకు అందజేసారు. ఆశేశంగా తరలివచ్చిన భక్తులకు ఆలయంలో మహాఅన్నదానం కార్యక్రమం నేటి నుండి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం మండల కాలం పాటు కొనసాగానున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. గురుస్వాములు శ్రీనివాస్‌గురుస్వామి, దామోదర్ గురుస్వామి, వెంకట్‌రెడ్డి గురుస్వామి, మురళి గురుస్వామిలతో పాటు పలువురు బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# గులాబీ దారిలో ఇతర పార్టీ నేతలు

**-బిఆర్ఎస్ బాధపుడుతున్న ఇతర పార్టీల నేతలు**

**-పరకాల అసెంబ్లీలో ప్రచారం జోరు పెంచిన బిఆర్ఎస్**

(పరకాల- ప్రభాతవార్త)
గులాబీ శ్రేణులు జోష్ మీద ఉన్నారు. ఇతర పార్టీల నేతలు, కేడర్ బిఆర్ఎస్ బాట పడుతుండడంతో పరకాల అసెంబ్లీ స్థానం తమ ఖాతాలో చేరిందని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచనలు సలహాలతో నేతలు, కేడర్ ప్రచారాన్ని కదం తొక్కిస్తున్నారు. గత వారం రోజులుగా పల్లె నుంచి పట్టణం వరకు ప్రచార జోరు పెరిగింది.

### కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక..

పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల గంగాధర్ రావు, పోశాల సదానందం ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీటిలో మునిగే నావ అని ఆ పార్టీని ఎవరు కూడా విశ్వసించే పరిస్థితిలో లేరని అన్నారు. నాలుగు రోజుల్లో పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు. పార్టీపై, నాపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని, సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరిన యువత..

పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణంలోని వీరా యూత్ అసోసియేషన్ 50 మంది సభ్యులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఆలోచిస్తున్నారని, వారు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని, పరకాలలో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని అన్నారు.

### తెలంగాణ విద్యార్థి సేన బిఆర్ఎస్‌లో చేరిక..

పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ విద్యార్థి సేన 200 మంది నాయకులు పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థి విభాగంకు ప్రత్యేక స్థానం కల్పించారని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎంతో మంది విద్యార్థి విభాగం నాయకులను ప్రజాప్రతినిధులను చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యుగేందర్, సతీష్, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 25న హన్మకొండ నుండి అరుణాచలగిరికి ప్రత్యేక బస్సు

– నర్సంపేట డీఎం ప్రసూనలక్ష్మి

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**
తమిళనాడు రాష్ట్రంలో అరుణాచలగిరి కార్తీక పౌర్ణమి సందర్భంగా వరంగల్ ప్రాంతీయ అధికారి జే.శ్రీలత ప్రత్యేక ఆర్టీసి సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు నర్సంపేట డిపో మేనేజర్ కే.ప్రసూనలక్ష్మి గురువారం తెలిపారు. సర్వీస్ నెంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 25న రాత్రి 8గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నవంబర్ 26న ఉదయం ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోకి విఘ్నేశ్వరుని దర్శనము, మధ్యాహ్నం నెల్లూరులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం, అనంతరం రాత్రి అరుణాచలం చేరుకుంటుందని ఆమె తెలిపారు. అక్కడ దర్శనం అనంతరం హన్మకొండకు చేరుకుంటుందన్నారు. పూర్తి సమాచారం కోసం 9959226047, 7382855492 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# మూడోసారి బిఆర్ఎస్ గెలిస్తే తెలంగాణకు ముప్పే

**నియంతృత్వ అధికారాన్ని-పదేళ్ల అహంకారాన్ని ఓడించండి**

**సిపిఐ, ఎఐటియుసి జనరల్ బాడీ సమావేశంలో నేతల పిలుపు**

**కాంగ్రెస్, సిపిఐ మిత్ర పక్షాల అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ను గెలిపించాలని తీర్మాణం**

**పాల్గొన్న ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వి.సీతారామయ్య**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ గెలిస్తే ముప్పేనని, బిఆర్ఎస్ నియంతృత్వ అధికారాన్ని, పదేళ్ల అహంకారాన్ని ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య రామగుండం నియోజక వర్గ ప్రజలకు, కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన సిపిఐ, ఎఐటియుసి జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ హ్యాట్రిక్ సాధిస్తామని అహంభావంతో విర్రవీగుతున్న నయా నిజాం, దొర తనాన్ని ఓడించి బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని వారు పేర్కొన్నారు. నీళ్ల కోసం గొప్పగా కట్టినామని చెప్పుకుంటున్న కాళేశ్వరం కుంగిపోయిందని, నిధులన్ని మింగేసి మిగులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని వారు ఆరోపించారు. ఉద్యోగ నియామకాలన్నవి లేనే లేవని, లీకేజీలు చేయడం, నోటిఫికేషన్‌లు రద్దు చేయడం, నిరుద్యోగులను నిండా ముంచడం పరిపాటిగా మారినటువంటి బిఆర్ఎస్ పాలనను తుద ముట్టించాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అవినీతికి పాల్పడి రామగుండంను లంచాలగుండంగా, మాఫియా రాజ్యంగా మార్చేశారని వారు దుయ్యబట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా మార్పుకు దోహదం చేయాలని వారు అన్నారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మారినప్పుడే తెలంగాణ వాదం మరుగునపడిపోయిందని, సెంటిమెంటగ్‌తో రెండు సార్లు అవకాశం ఇచ్చారని, ఇక సాగనంపాల్సిందేనని వారు ఉద్ఘాటించారు. ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు తాండ్ర సదానందం, మడ్డి ఎల్లాగౌడ్, కె.స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాంకాళి స్వామి, బొంతల రాజేష్‌లు మాట్లాడగా, గోషిక మోహన్, గౌతం గోవర్ధన్, కె.కనకరాజు, జిగురు రవీందర్, ఎం.ఎ.గౌస్, శనిగల శ్రీనివాస్, సూర్య, ప్రీతం, ఓదెమ్మ, రమ, మల్లయ్య, రాజయ్యలు పాల్గొనగా, కళాకారులు ఇనుముల రాజమౌళి, ఎజ్జ రాజయ్య, సంబోదు కొంరయ్య, రాజు, మంజూల, సరోజ తదితరులు అభ్యుదయ గేయాలు ఆలపించారు.





# ఓటు ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం

**వేములవాడ, ప్రభాతవార్త.**
వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార శాఖ, డిఆర్‌డిఓ తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో 100శాతం ఓటింగ్ జరిగేలా, ఓటు ప్రాధాన్యత కళా ప్రదర్శన గురువారం ఇచ్చారు. పట్టణంలో ఏ విధమైన గొడవలకు తావు లేకుండా, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, ప్రశాంత వాతావరణంలో ఓటు కలిగిన, పౌరులందరూ, 100శాతం ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కు వినియోగం చేసుకోవాలని, వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం, వృద్ధులకు, గర్భిణులకు, ప్రత్యేక క్యూలైన్ ఏర్పాట్లు చేయనుందని, ఎన్నికల్లో ఓటేసే మిషన్స్ ఇవిఎం, వివి ప్యాట్ ఉపయోగాలు, ఓటు వేసే విధానంపై తెలుపుతూ పాటలతో ఓటర్లకు చైతన్య పరిచారు. భారతీయ పౌరులుగా, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ సంప్రదాయాలను గౌరవిస్తూ నిష్పక్షపాతంగా ఏ విధమైన ఒత్తిళ్లకు లోనుకాకుండా, స్వేచ్ఛయుతంగా, ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కళాకారుల టీమ్ ఇన్‌ఛార్జి పొత్తూరి రాజు బృందం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇవి ప్రమోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ పివిఓ అంజయ్య, అధ్యాపకులు, విద్యార్థులున్నారు.




# మల్లంపల్లిలో దివంగత జడ్పీ చైర్మన్

**జగదీశన్న కుటుంబం ఇంటింటా ప్రచారం**

**కన్నీరు పెట్టుకున్న జగదీశ్ సతీమణి రమ్య**

**ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని మల్లంపల్లిలో దివంగత నేత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశన్న కుటుంబ సభ్యులు రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డితో కలిసి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత కొన్ని నెలల క్రితం జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ గుండె పోటుతో మరణించగా, ములుగు ఎన్నికల ఇంచార్జ్ సతీష్ రెడ్డి మల్లంపల్లి లో ప్రచారం మొదలు పెట్టగానే జగదీశన్న సతీమణి రమ్య భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకోగా ఆమెను ఓదార్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మల్లంపల్లి అంటే జగదీశ్‌కు ప్రాణమని, సిఎం కేసిఆర్ ఆశీర్వదించి పంపిన ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కేసిఆర్ ప్రవేశపెటి ్టన పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. తన భర్త జగదీశ్ కోరిక మేరకు మల్లంపల్లిని మండలంగా కేసిఆర్ ప్రకటించారని, నాగజ్యోతిని గెలిపించి సిఎంకు కానుకగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీశన్న కుటుంబ సభ్యులు సత్యతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవింద్ నాయక్, పొదెం క్రిష్ణ ప్రసాద్, సర్పంచ్ చంద కుమార స్వామి పాల్గొన్నారు.



# ఎస్ఐ విజయేందర్ ఆధ్వర్యంలో తనిఖీలు




**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ఐ విజయేందర్ ఆధ్వర్యంలో ఉదయం వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి కారు, ఆటో, లారీలను క్షుణ్ణంగా పరిశీలించి, తరువాతనే వాహనాలకు అనుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయేందర్ మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ప్రతి వాహనాన్ని ఖచ్చితంగా పరిశీలించడం జరుగుతుందని, ఎమ్మెల్యే అభ్యర్థులు అయినప్పటికీ కూడా తమ వాహనాలను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా పెద్ద మొత్తంలో డబ్బులు, నగదును తీసుకెళ్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ విజయేందర్ అన్నారు. ఇందులో ఎస్ఐ వినీత, ఎఎస్ఐ మజార్, పోలీసులు తిరుపతి నాయక్, అశోక్, వేణు, రాజు తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త




# చందుర్తిలో పోలీసుల కవాతు



**చందుర్తి, ప్రభాతవార్త.**
సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ఫ్లాగ్ మార్చ్ (పోలీసు కవాతు) నిర్వహిస్తున్నట్లుగా చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా రాష్ట్రానికి వచ్చిన కేంద్ర సాయుధ బలగాలతో చందుర్తి మండల కేంద్రంలో గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలతోపాటు అన్ని గ్రామాలలో దశల వారీగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రజలు నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కి ఎంపికైన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



**పెద్దపల్లి, ప్రభాతవార్త**
31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా ఇటీవల పెద్దపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థినులు ఉప్పు వైష్ణవి, శిఫానా అంజుమ్‌లు ఆరోగ్యం శ్రేయస్సు కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం అనే ప్రధాన అంశంలో భాగంగా సహజ ఎరువులు అనే ఉప అంశంపై చేసిన ప్రయోగం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం డిఇఓ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినులు, గైడ్ టీచర్‌లు రేష్మాలు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను, గైడ్ టీచర్స్ రేష్మా, సదానందంలను అభినందిస్తూ ఇంకా బాగా కృషి చేసి జాతీయ స్థాయికి కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, నవీన్ తదితరులున్నారు.

# కువైట్‌లో అనంతపల్లి వాసి మృతి

చందుర్తి, ప్రభాతవార్త: చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన బుర్ర గంగాధర్ గౌడ్ (44) అనే యువకుడు గుండెపోటుతో కువైట్ దేశంలో గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గంగాధర్ ఉపాధి నిమిత్తం ఆరు మాసాల క్రితం కువైట్ వెళ్లి అక్కడ పెట్రోల్ బంక్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని బుధవారం రాత్రి ఇంటికి వచ్చిన తరువాత ఒకసారిగా గుండె



నొప్పి రావడంతో కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన తోటి స్నేహితులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఉపాధి నిమిత్తం కానరాని దేశం వెళ్లి అక్కడే గుండెపోటుతో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. మృతుడికి భార్య లక్ష్మి, కుమారుడు మణివర్ధన్ (19), కూతురు మణిదీప్తి (10) ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో హోమంలో పాల్గొన్న భక్తులు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ పరిధిలోని ఎర్ర చిలుక తండాలో సేవాలాల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వార్షికోత్సవం పురస్కరించుకుని హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయోధ్యకు చెందిన గురువు గణేష్ దాసు మహారాజు, పురోహితుడు రమేష్ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున తండా వాసులు భక్తిశ్రద్ధలతో వార్షికోత్సవంలో పాల్గొని మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున తండా వాసులు వార్షికోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
బాలల దినోత్సవం పురస్కరించుకుని గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో గురువారం స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులై తరగతి గదులను భోదించారు. ప్రిన్సిపాల్‌గా పాఠశాలకు చెందిన విద్యార్థి రాచర్ల వైష్ణవి, విద్యాధికారిగా సుప్రియ, జిల్లా విద్యాధికారిగా రాధాలతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదులు భోదించినట్లు ప్రిన్సిపాల్ బొంది రమేష్ తెలిపారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా స్వయంపరిపాలన దినోత్సవంలో పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతి గదులు భోదించారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన పధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇక హోరే..
## ముగిసిన నామినేషన్ ఉపసంహరణ

**చివరి రోజు ఉపసంహరించకున్న 8 మంది**

**పరకాల బరిలో 28 మంది అభ్యర్థులు**

**పరకాల,ప్రభాతవార్త:**
శాసనసభ ఎన్నికల నేపద్యంలో భాగంగా కొనసాగిన నామినేషన్ ఉపసంహరణ ఘట్టం బుదవారంతో ముగిసింది.పరకాల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి నామినేషన్లు ధాఖలు చేసిన అభ్యర్థుల్లో 8 మంది చివరి రోజు తమ నామినేషన్ దాఖలు చేయగా అందులో పత్రాలు సరిగా లేని ఐదుగురి నామినేషన్‌లు స్క్రూటినీలో తిరస్కరణకు గురయ్యాయి. బుదవారం 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారి వద్ద ఉపసంహరించుకున్నారు.బరిలో 28 మంది అభ్యర్థులు మిగిలిన తరుణంలో అభ్యర్థులు గుర్తులు కెటాయించారు.డిసెంబర్ 3న ఎన్నికలు నిర్వహించనున్న నేపద్యంలో ఇప్పటి నుంచి ఈ నెల 28 సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు ప్రచారం చేసుకోవచ్చని రిట ర్నింగ్ అధికారి శ్రీనివాస్ స్పష్టం చేశారు.ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 19 గంటల వరకు ప్రచారం చేయాల్సి ఉంటుందన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలకు చెందిన బిజడ్‌సీ విద్యార్థులు వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం క్షేత్ర పర్యటన చేశారు. మండల పరిధిలోని ముస్తాఫనగర్ గ్రామానికి చెందిన ఆక్బర్ అనే రైతు వినూత్నంగా సాగు చేస్తున్న లెమన్ గ్రాస్ ప్రాసెసింగ్ యూనిట్‌ని విద్యార్థులు సందర్శించి లెమన్ గ్రాస్ తోట పెంపకం, ఆయిల్ తయారు చేసే విధానం మరియు మార్కెటింగ్ చేయు విధానం గూర్చి అడిగి తెలుసుకున్నారు. విద్యారులు అడిగిన పలు ప్రశ్నలకు రైతు వారికి సమాధానం చెప్పి వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పట్టు పరిశ్రమను సందర్శించి వాటి యొక్క పెంపకం మరియు పోషణ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, అధ్యాపకులు శ్రీవల్లి, బిక్షమయ్య, కృష్ణప్రసాద్, ఉమారాణిలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా ముడిసరుకుల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

**కరీంనగర్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఎ విజయ్ భాస్కర్‌రెడ్డి.. పెద్దమ్మ చెక్‌పోస్టు అకస్మీక తనిఖీ**




**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ఎన్నికల దృష్ట్య అంతర్ జిల్లా నుండి చెక్‌పోస్టు ద్వారా గుడుంబా ముడిసరుకులైన బెల్లం, మరియు పటిక అక్రమ రవాణా జరిగే అవకాశం ఉందని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఎ విజయ్ భాస్కర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం కామారెడ్డి–సిరిసిల్ల జిల్లా సరిహద్దులోని గంబీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టును అకస్మీకంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు ద్వారా ఇతర రాష్ట్రాల నుండి వెళ్లే వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేసి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే మద్యం మరియు నిషేదిత గంజాయి రవాణా రాకుండా అరికట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరిన్‌డెంట్ పంచాక్షరి, ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి అక్కారాం, నరేందర్, అమృతరెడ్డి, మల్లేష్‌లతో పాటు చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సేవలపై అవగాహన కలిగి ఉండాలి

**చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**
వైద్య సేవలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ సరోజ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఎంపిహెచ్‌డబ్ల్యూ చదువుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు ఆన్‌జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ప్రతి విభాగం పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ సరోజన మాట్లాడుతూ ఓపీల్యాబ్, ఫార్మసిస్టు, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు మహిళలకు ప్రత్యేకంగా అందిస్తున్న సేవలు పూర్తి స్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, స్టాఫ్ నర్సు స్వరూపరాణి, పాఠశాల ఉపాధ్యాయులు గొర్రె విపంచి, మురహరి మౌనిక, సిబ్బంది ఉన్నారు.






## మానకొండూర్‌లో.. కేంద్ర బలగాలతో భారీ కవాతు



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా కేంద్ర సాయుధ బలగాలతో కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు ఆధ్వర్యంలో గురువారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ కరుణాకర్‌రావు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పల్లెల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్, తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలను ఎన్నికల ప్రణాళికలో పెట్టాలి

**జిల్లా జిపి యూనియన్ అధ్యక్షులు ఎర్రవెల్లి ముత్యం రావు**

**ఓదెల, ప్రభాత వార్త:**
జిపి కార్మికుల సమస్యలను ఎన్నికల ప్రణాళికలో పెట్టాలని జిల్లా జిపి యూనియన్ అధ్యక్షులు ఎర్రవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఓదెల మండల ఉన్నత విస్తృత సమావేశం మండల ఆఫీస్ వద్ద నిర్వహించారు. జిల్లా జిపి యూనియన్ అధ్యక్షులు ఎర్రవెల్లి ముత్యం రావు ముఖ్య అతిధిగా హజరై మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు, సమ్మెలు నిర్వహించామని, అయినా ప్రభుత్వాలు ప్రధాన సమస్యలను పరిష్కరించకుండా పెండింగ్‌లో పెట్టాయని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, మల్టీ పర్పస్ వర్కర్ బానిస వ్యవస్థను రద్దు చేస్తామని, కనీసం వేతనం నెలకు 26వేలు ఇస్తామని, పిఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని, ఆదివారం సెలవులు, పండుగ సెలవులు, 8 గంటల పని విధానం అమలు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలు ఆయా పార్టీలను తిరస్కస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి నాగయ్య, నాయకులు సారయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి నిజమైన నేస్తాలు

## ప్రభుత్వానికి ప్రజలకు వారధులు పాత్రికేయులు

*నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*

సమాజాన్ని చైతన్య పరుస్తూ ప్రజల పక్షాన నిరంతరం పని చేసే వ్యక్తులే జర్నలిస్టులని అలాంటి కలం సోదరులను పత్రికా దినోత్సవం రోజు సన్మానించే గొప్ప అవకాశం లభించడం ఎంతో ఆనందదాయకమని శ్రీ చేతన హైస్కూల్ వ్యవస్థాపకులు పుచ్చకాయల వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ చేతన హైస్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా దినోత్సవం కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా నార్కట్ పల్లి మండల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మడియా జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలలో జర్నలిస్టు వృత్తిపై విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా విధ్యార్థులచే సాంస్కృతిక కార య్రక్రమాలు, సమాజంలో పత్రికలు చేస్తున్న సేవల గురించి పాటల ద్వారా నృత్య రూపకాలను ప్రదర్శించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నాడు స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి వరకు పత్రికలు సమాజంలో ఉన్న వెనుకబాటు తనాన్ని , ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అన్ని విధాల మంచి చెడుల పట్ల ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమాజానికి నిజమైన నేస్తాలుగా 24 గంటలు పని చేస్తూ అన్ని విషయాలను



అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి తెలుపుతున్న గొప్ప వ్యక్తులని అని ఆయన కొనియాడారు. అతంటి ఉన్నమైన వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులను సన్మానించడం పట్ల తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు.ముఖ్యంగా తమ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమం రూపొందిచి విద్యార్థులకు అవగాహన కోసం ఏర్పాటు చేశామని అన్ని పాఠశాలలో ఇలాంటి కార్యక్రమం చేయడవం వల్ల జర్నలిస్టులకు ఉచిత గుర్తింపుతో పాటు విద్యార్థుల్లో వారి పట్ల గౌరవం కలిచగలమని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సునిత, సిబ్బంది నోముల శ్రీనివాస్, రాఘవేంద్ర, సురేష్, రేవతి,కళ్యాణి,నాగలక్ష్మి, లక్ష్మి, మంజుల, సిరిష, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించడంతో పాటు అలోచింపజేశాయి.

# పని చేసే మహిళలకు రక్షణ కల్పించాలి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 16:*



ప్రభుత్వ, ప్రైవేటు అఫీసుల పరిధిలోని అన్ని కార్యాలయాలు, పరిశ్రమలు, కంపెనీలలో పని చేసే మహిళలకు రక్షణ కల్పించాలని సీడీపీవో పద్మావతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాయలంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ అధ్వర్యంలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని, మహిళల పై లైగింగ వేదింపుల నిరోధక చట్టం 2013పై కార్యాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులందరికి చట్టం పట్ల అవగాహన కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులు రక్షణతో పని చేసే వాతావరణాన్ని కల్పించే బాధ్యత యజమాన్యా నిది అని అన్నారు. అదే విదంగా ఎమ్‌పీయూపీఎస్ స్కూలో, కిశోర బాలికలు, బాలురులకు చట్టాలపై హెల్ప్ లన్ నెంబర్ 181,100,1098లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, డీహెచ్ఈడబ్ల్యు సునీత, సఖ, నాగమణి పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం: సిడిపిఓ లావణ్య

*చింతపల్లి ప్రభాతవార్త:*

గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకున్నప్పుడే తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారని సిడిపిఓ లావణ్య కుమారి అన్నారు. చింతపల్లి మండలంలోని చింతపల్లి, విటీ నగర్ పిహెచ్సిలలో గురువారం వైద్య పరీక్షలు నిర్వహించుకున్న గర్భిణీ స్త్రీలకు చింతపల్లి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి భోజనం ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ లావణ్య కుమారి మాట్లాడుతూ.. పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం అని, గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం, పండ్లు, ఆకుకూరాలు, కూరగాయలు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. దాని వలన రక్తహీనత లేకుండా సుఖప్రసవము జరుగుతుందని తెలియజేశారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం వలన వారికి ఎలంటి అనారోగ్యం వచ్చిన తొందరంగా కోలుకోలేరని, పూర్తి అనారోగ్యానికి గురి అవుతారని తెలియజేశారు. బరువు తక్కువ పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, వారికి అదనంగా ఒక గుడ్డు, 100 ఎంఎల్ పాలు, బాలామృతం ప్లస్ ఇచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నాట్లు,



ప్రతినెల పిల్లల బరువు తీయించుకొని వారి గ్రోత్‌ను తెలుసుకోవాలని తల్లులకు తెలియజేశారు. విటమిన్లు, మినరల్స్ అన్ని రకాల పోషకాలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్స్ శ్రీదేవి, వంశీ కృష్ణ, సూపర్ వైజర్ జ్ఞానేశ్వరి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో నిత్య అన్నదానం ప్రారంభం

*చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం పలువురు అయ్యప్ప గురు స్వాములు, భక్తులు అయ్యప్ప మాలాదారణ గావించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏటా నిర్వహించేలా నిత్య అన్నదానం, సన్నిదానాన్ని ప్రారంభించారు. ఆలయంలో ఈ నెల 16 నుంచి వచ్చే ఏడాది జనవరి 12వ తేదీ వరకు నిత్యం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని, అయ్యప్ప మాలాదారణ చేసిన భక్తులకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతమని ఆలయ కమిటీ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా అన్నారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, ఆలయ మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, గురుస్వాములు తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మెండె మల్లేశం, సుక్క సుదర్శన్, పోలుదాసు నరేష్, బొడ్డుపల్లి యాదగిరి తదితరులున్నారు.

# యూట్యూబ్ సింగర్ రాముకు ఘనంగా సత్కారం

## ... స్పోర్ట్స్ అసోసియేషన్

*దేవరకొండ,16నవంబర్,ప్రభాతవార్త:*

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు గురువారం యూట్యూబ్ సంచలన సింగర్ రాముని స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి సభ్యులతో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూటూబ్‌లో తన పాటలతో సంచలనం సృష్టిస్తున్న రాము దేవరకొండలో మరో సాంగ్ చేయడానికి రావడం జరిగిందని, స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంనందు షూట్ చేయడం జరిగిందని తెలిపారు. ఆయన పాడిన పాటలు అల్లాహే అల్లా, బాగుండాలమ్మ, బుల్లెట్ బండి, తేరిమేరి కథ, రావమ్మ బంగారుబొమ్మ తదితర పాటలతో అలరిస్తున్నారని, కొన్ని మిలియన్ మందిని తన పాటలతో ఆకట్టుకుంటున్నారని, అలాంటి



సింగర్ దేవరకొండకు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇక్కడ తీయబోయే సాంగ్ హిట్ కావాలని ఈ సందర్భంగా వారు అన్నారు. కెమెరావద్ద కొబ్బరికాయ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం యూనిట్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు , కళాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్,కోశాధికారి కృష్ణ కిషోర్, తాళ్ల సురేష్, సుజాత, ఎన్విటి,హీరో సురేష్, హీరోయిన్ సరస్వతి, డైరెక్టర్ కిషన్‌కుమార్, మోతిలాల్, రాజేష్, మహేష్, వేణుగోపాల్,ప్రభాకర్, డాన్స్ మాస్టర్ జగన్, రాము,లాలు, కళాకారులు ,క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ పోలీస్ బలగాలతో కవాతు

*చండూరు,16నవంబర్,ప్రభాతవార్త:*



ఈ నెల 30న తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికల దృష్ట్యా చండూరు మండలంలో సెంట్రల్ పోలీస్ బలగాలతో గురువారం చండూరు సిఐ కోటయ్య, ఎస్ఐ ఉప్పు సురేష్‌లు కవాతు నిర్వహించారు.ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ప్రజలు భయాంధోళనలకు గురికాకుండా ఎలాంటి ఆంధోళనలు చెందకుండా నిర్భయంగా ఎన్నికల్లో పాల్గొనాలని , ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని చామలపెల్లి, గుండ్రపల్లి, దోనిపాముల పుల్లెంల గ్రామాలలో సెంట్రల్ పోలీసులతో కవాతు నిర్వహించారు.

# మూడేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి

## -యాదగిరిగుట్ట మండలం సాదువెల్లిలో ఘటన

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట మండలంలోని సాదువెల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుంకే హరీష్ వ్యవసాయ దారుడు. అతని మూడేళ్ల కుమారుడు శశిధర్ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించారు. రోజులాగే ఆ బాలుడిని అంగన్వాడీకి పంపించి వారు వ్యవసాయ పనులకు వెళ్తారు. గురువారం సాయంత్రం అంగన్వాడీ కేంద్రం నుండి ఇంటికి వెళ్లే క్రమలో ఆ బాలుడుపై వీధి కుక్కలు చుట్టూ ముట్టి విచక్షణ రహితంగా దాడి చేశాయి. ఈ దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడు శరీరాన్ని చిద్రం చేస్తున్న కుక్కలను స్థానికులు చూసి వెళ్ళగొట్టారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో హుటా హుటిన ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యం చేసిన వైద్యులు బాలుడికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వందల సంఖ్యలో విధి కుక్కలు ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం మేలుకొని వీధి కుక్కల దాడులు నుండి కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. పసిప్రాయం అంటే సరదా ఇక ఇంటి నుంచి బయటకు వస్తే చిన్నపిల్లలకు ఉండే సంతోషమే వేరు. స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి మించిన ఆనందం వారి మొహంలో ఎప్పుడు కనపడదు. ఆ మొహంపై చిరునవ్వు తప్ప మనసులో



ఈసుమంతా కలమాశం లేని పసివయసులో అభం శుభం తెలియని మూడేళ్ల బాలుడిని వీధి కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. ఆ బాలుడు గాయపడి విలవిలలాడిపోయాడు. ఈ హృదయ విచారక ఘటన చోటు చేసుకుంది.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రకృతి పాత్రపై ఉపన్యాసం

**-విజేత సౌజన్యకు అభినందన వెల్లువ**

**మహాముత్తారం, నవంబర్ 16, ప్రభాతవార్త**

గాంధీ గ్లోబల్ ట్రస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మహాముత్తారం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మండల స్థాయిలో 'మానవుని జీవన విధానంలో ప్రకృతి పాత్ర' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిపినట్లు తెలిపారు. సమాజంలో ప్రకృతి యొక్క ప్రాముఖ్యత, ప్రకృతి జీవన విధానాన్ని పాటిస్తూ ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా జాగ్రత్త పడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ములుగుపల్లికి చెందిన విద్యార్థి చిర్ర సౌజన్య విజేతగా నిలువగా జిల్లా స్థాయిలో మూడవ బహుమతి అభించింది. సౌజన్య ప్రశంస పత్రము, షీల్డ్, రూ.1000నగదు బహుమతిని గెలిపొందిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సంజీవరెడ్డి, సాంఘీక



శాస్త్ర ఉపాధ్యాయులు సదానందం తెలిపారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు భోజ్యా, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, బాలరాజు, సంతోష్, రమేష్, పున్నం, వెంకటేష్‌లు సౌజన్యను అభినందించారు. మహాముత్తారం సోషల్ స్టడీస్ మండల కో-ఆర్డినేటర్ చైతన్య, ప్రకాష్, సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**మహాముత్తారం, నవంబర్ 16, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ సిఈఓ, స్వీప్ నోడల్ అధికారి యల్.విజయలక్ష్మి ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ఓలు, ఏఎన్ఎంలు, ఆశాలు ఓటర్లకు తమ ఓటు ఉన్నది లేనది ఓటర్ జాబితాలో, ఆన్‌లైన్‌లో చూసి చెప్పడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈసందర్భంగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ములుగుపల్లి,



పోలారం గ్రామాలను సందర్శించి మాట్లాడారు. ఈనెల 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఓటర్లకు వివరించారు. ఈకార్యక్రమంలో ములుగుపల్లి, పోలారం పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి, సంపత్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం యువత ముఖ్యపాత్రపోషించాలి

**జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి**

*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార*

ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఓటరూ ఈనె 30న ఓటు వేయాలని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి, ఎస్‌విఇఇపి నోడల్ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. గురువారం కేంద్ర సమాచర, ప్రసార మంత్రత్వశాఖకు చెందిన సెంట్రల్‌బ్యూరో అఫ్ కమ్యూనికేషన్ అధ్వర్యంలో గురువారం స్థానిక మిర్యాలగూడ మీనా ఇంజనీరింగ్ కళాశాలలో ఓటరు చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అవినీతి, అక్రమాలు లేని స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం యువత ముఖ్యపాత్రపోషించాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని మాట్లాడుతూ యువత వారి ఓటు వేయడంతో పాటు కుటుంబంలో అందరూ ఓటు వేసేలా చూడాలన్నారు. మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ మెరుగైన పాలన అందించే వారిని ఎన్నుకోవాలని, డబ్బు కోసం ఓటును అమ్ముకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మీనా కళాశాల విద్యాసంస్థల చైర్మన్ మహిమూద్‌అలీ, ఎస్‌విఇఇపి జిల్లా సమన్వయకర్త అరుణ్‌కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతాప్‌నాయక్, కళాశాల ప్రిన్సిపల్ వాణి, ఎపిఎంలు కృష్ణమూర్తి, శేషన్న తదితరులు పాల్గొన్నారు.




ఎన్నికల సంఘం ఓటరు కోసం అందుబాటులోకి తెచ్చిన వివిధ మొబైల్‌యాప్ సేవలను అధికారులు వివరించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు

# కుష్టివ్యాధి రహిత సమాజం కోసం కృషి చేయాలి

*నూతనకల్, నవంబర్ 16, ప్రభాతవార్త:*

దేశంలో కుష్టి వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్క వైద్య ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర డిప్యూటి పారామెడికల్ అధికారి సకల రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కుష్టి వ్యాధిపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు రోగి శరీరం పైన ఎలాంటి చిన్న చిన్న మచ్చలు ఉన్న స్వర్శలేని మచ్చల బాగాన్ని గుర్తించి వెంటనే తగిన చికిత్స చేస్తే కుష్టి వ్యాది బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని అన్నారు. గ్రామంలో ఆశా వర్కర్‌లపై ప్రజలకు కుష్టి వ్యాది లక్షణాల పైన అవగాహన కల్పించే బాద్యత ఉన్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, లోకేందర్, లూర్తమ్మ, అరుణ జిల్లా పారామెడికల్ అధికారి సురేష్, మండల వైద్య ఆరోగ్య అధికారిని ఆశ్రితారెడ్డి, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**-చింతకానిలో గ్రామ ప్రజలకు అవగాహన**

*కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త*

ప్రశాంత వాతావరణంలో రానున్న సార్వత్రిక ఎన్నికలను జరుపుకోవాలని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు. గురువారం మండలంలోని చింతకాని గ్రామంలో ప్రజలతో మమేకమై మాట్లాడారు. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరూ వివాదస్పదంగా మారకూడదని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పి.ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

*త్రిపురారం,16నవంబర్,ప్రభాతవార్త:*

మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన మాజి ఎంపిటిసి కందుకూరి అంజయ్య కుమారుడు , ఆర్టీసి కండక్టర్ కందుకూరి మైసయ్య గురువారం గుండెపోటుతో మృతి చెందడంతో నిడమనూరు ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మైసయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, నాయకులు బండారు ప్రసాద్, ఇండ్ల నాగరాజు, ఎల్లేషా, నర్సి రెడ్డి, మనోహర్ తదితరులు ఉన్నారు.అదేవిదంగా మండలంలోని కామారెడ్డిగూడెంలో అనారోగ్యంతో మృతి చెందిన నర్సింగ్ ముత్తమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన వెంట స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి, నాగయ్య,నాగరాజు,గిరి ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

# రాజేష్ యువసేన ఆధ్వర్యంలో యాదాద్రి పుణ్యక్షేత్ర పర్యటన

*పెన్‌పహాడ్, నవంబర్ 16, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మాచారం విద్యాసాగర్ గ్రామ ప్రజలు రాజేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో వివిధ వాహనాల్లో బయలుదేరి యాదాద్రి పుణ్యక్షేత్ర పర్యటనకు గురువారం వెల్లడం జరిగింది. మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ క్షేమంగా వెల్లి దైవ దర్శనం చేసుకుని, మంత్రి జగదీష్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించాలని ప్రజలందరూ ఆ యాదాద్రిషున్ని వేడుకోవాలని కోరారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*మోతె, నవంబర్ 16, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, శాంతినికేతన్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషదారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. నాగేశ్వరరావు, డైరెక్టర్ అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎక్లాస్‌పూర్ సర్పంచ్

మంథని - ప్రభాతవార్త

మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామ సర్పంచ్ చెన్నవేన సదానందం గురువారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామమా చేసి కాం గ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సిద్దాంతాలు నచ్చి అదేవిధంగా 6 గ్యారెంటీ పథకాలు ప్రజలు విశ్వసించటంతో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలనను అన్నివిధాలుగా మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని శ్రీధర్‌బాబును అదిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కొండ శంకర్, స్తానిక ఎంపిటిసి పెండ్లి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం,నాయకులు పేరవేన లింగయ్యయాదవ్, మంథని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అదేవిధంగా మంథని మండలం లక్కేపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దొబ్బల రమేష్, మేదరవేన ఆశోక్, వేల్పుల మల్లయ్య వారి అనుచరులతో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఏఐసిసి కార్యదర్శి శ్రీదర్‌బాబు పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేదరవేన పర్వతాలు యాదవ్, కూర కోటేష్ తదితరులు పాల్గొన్నారు

# మండల యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సురేష్ నియామాకం

మంథని - ప్రభాతవార్త

మంథని మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి చెందిన ఎరుకల సురేష్‌ను నియమించారు. ఈ మేరకు ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు నియామాక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ యూత్ కాం గ్రెస్ నాయకులు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అంకిత భావంతో కృషిచేయాలని ఆయన కోరారు. అదేవిధంగా తనకు మండల యూత్ కాంగ్రెస్ బాద్యతలు అప్పగి ంచినందుకు ఎమ్మెల్యే శ్రీ ధర్‌బాబుకు, శ్రీనుబాబుకు మండల అధ్యక్షుడు ఎరుకుల ప్రవీణ్‌కు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య, ఆర్ల నాగరాజుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లే

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ మీడియా కోఆర్డీనేటర్ శ్రీనివాస్

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ రెండు లోపాయకారి ఒప ్పందంతో ముందుకు సాగుతున్నాయని బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే అది బిజెపికి ఓటు వేసినట్లేనని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ మీడియా కోఆర్డీనేటర్ కలువల శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లిక్కర్ కేసులో ఉన్న కవితను బిజెపి ప్రభుత్వం ఇంతవరకు అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తుందంటే రెండు పార్టీలు ఒకటేనని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు పాలన చేయాలనే ఉద్దేశంతో కలసి పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్రలో చెప్పిన విధంగా అన్ని వర్గాలను కలుపుక పోతుందన్నారు. బండి సంజయ్‌ని అద్యక్ష పదవినుండి తప్పించిన నాటినుండి బిజెపి పతనం మొదలైందనా ్నరు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో బిఆర్ఎస్, బిజెపి పార్టీలో భయం మొ దలైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవారికి అన్నివిధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకుల చేతి దర్మయ్య, సంపత్‌రెడ్డి, కుమార్, ఆరెల్లి శ్రీధర్ పాల్గొన్నారు.



# జిల్లా సాంస్కృతిక సారధి కళాకారుడిని సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులుజారీ

జనగామ, నవంబరు 16 ప్రభాతవార్త :

శాసనసభ ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన నేపథ్యంలో జనగామ జిల్లాకేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడిని సస్పెండ్‌చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలో పనిచేస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు సైతం ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పక పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా రాజకీయ పార్టీల తరుపున ప్రచారం, ప్రభుత్వ పథకాల ప్రచారం నిర్వహించవద్దని నిర్దేశము-1ద్వారా సభ్యకార్యదర్శి, తెలంగాణ సాంస్కృతిక సారధి హైదరాబాద్ వారు సూచించడం జరిగిందన్నారు. ఈనెల 6వ తేదీన నర్సంపేట శాసనసభ నియోజకవర్గం పరిధిలో నర్సంపేటలో రాజకీయ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నట్లు వాట్సప్, ఫోటోలు ఉన్నట్లు ఫిర్యాదుల ద్వారా స్పష్టంగా తెలుస్తుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకు జనగామ జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడుగా పనిచేస్తున్న బొమ్మెర రవిని ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనల ప్రకారం విధులనుంచి సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.


# ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్‌చే శిక్షణ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కె.రాజమణి ఐఏఎస్, రవిష్‌గుప్తా ఐఏఎస్, పోలీస్ అబ్జర్వర్ సుజిత్‌కుమార్ ఐపీఎస్, డీసీపీ సీతారాం ఆధ్వర్యంలో రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. కేటాయించిన సిబ్బందికి మూడు నియోజకవర్గాలలో మాస్టర్ ట్రేనర్స్ చే శిక్షణ ఇవ్వడంజరుగతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారిణి సుహాసిని, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ సీపీవో ఇస్మాయిల్, ఎన్ఐసి జిల్లా సాంకేతిక వైజ్ఞానిక అధికారి కె.రాంప్రసాద్, ఈడీఎం దుర్గారావు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## దేశిదారు మందు పట్టివేత

మంథని - ప్రభాతవార్త



మహారా ష్ట్ర నుండి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున ్న దేశీదారు మందును గురువారం మంథని ఎకై ్సజ్ అదికారులు పట్టుకున్నారు. చంద్రాపూర్ నుండి మంథని మండలానికి అక్రమంగా ట్రైన్‌ద్వార తీసుకవస్తున్న మంథని పట్టణంలోని మందాట ప్రాంతానికి చెందిన ఆరె బాగ్యలక్ష్మి నుండి 170 సీసాలను స్వాదీనంచేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ గురువయ్య తెలిపారు. బాగ్యలక్ష్మిని మంథని తాహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

## సర్పంచ్ అంతిమ యాత్రలో ఎమ్మెల్సీ

### పాడె మోసిన లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని లింగాపూర్ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఈరెల్లి శంకర్ గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం శంకర్ అంతిమ యాత్రలో పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల డీసీసీ అధ్యక్షులు, ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. శంకర్ పార్దీవ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. పాడెను లక్ష్మణ్‌కుమార్ మోస్తు అంతిమయాత్రలో పాల్గొని దహన సంస్కరాలు పూర్తి అయ్యేవరకు వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ పార్థివ దేహానికి మంత్రి నివాళులు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని లింగాపూర్ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఈరెల్లి శంకర్ గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం శంకర్ మృత దేహానికి రాష్ట సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# గోదావరిఖనిలో రేపు జరిగే కేటిఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

**- కార్యకర్తలు, ప్రజలకు బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీ శనివారం గోదావరిఖనిలో జరుగనున్న ఐటి, పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని రామగుండం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెటిఆర పర్యటన వివరాలను వెల్లడించారు. మంత్రి కెటిఆర్ పట్టన ప్రగతి పథకం కింద రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయించారని, టియూఎఫ్ఐడిసి కింద ఇటీవలనే 100 కోట్ల నిధులు కేటాయించారని అన్నారు. గత పాలకులు ఇక్కడి బొగ్గు, నీళ్లు, విద్యుత్ తదితర వనరులు ఇతర ప్రాంతాలకు తరలించి, అక్కడ పరిశ్రమలు స్థాపించారే గానీ, ఇక్కడి నిరుద్యోగ యువతను పట్టించుకోలేదని అన్నారు. ఉద్యమ నాయకుడిగా తనను గెలటిపించిన ప్రజల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో మంత్రి కెటిఆర్ సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నానని అన్నారు. తన విజ్ఞప్తి మేరకు ఐటి, ఇండస్ట్రీయల్ కారిడార్‌గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం కెటిఆర్ గత పర్యటన ఐటి, ఇండస్ట్రీయల్ పార్కులకు శంకుస్థాపన చేశారని అన్నారు. అంతర్గాంలో 102 ఎకరాలలో ఇండస్ట్రీయల్ పార్కు, గోదావరిఖనిలో ఎకరం 20గుంటలలో 30 కోట్లతో ఐటి పార్కు నిర్మాణం కాబోతున్నాయని అన్నారు. తనను భారీ మెజారిటీతో మళ్లీ గెలిపిస్తే రామగుండం నియోజక వర్గాన్ని దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తానని కెటిఆర్ మాట ఇచ్చారని అన్నారు. మంత్రి కెటిఆర్ మూడవసారి గోదావరిఖనికి రానున్నారని, శనివారం ఉదయం 10గంటలకు పోలీస్ కమీషనరేట్ గ్రౌండ్‌లో చాపర్ ద్వారా దిగి, రోడ్డు మార్గం ద్వారా ఖని ప్రధాన చౌరస్తాకు చేరుకుంటారని, ప్రధాన చౌరస్తాలో ప్రసంగిస్తారని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం టి జంక్షన్ నుంచి చౌరస్తా వరకు కొనసాగే రోడ్డు షోకు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నాయకులు మాదాసు రామ్మూర్తి, పిటి.స్వామి, నడిపల్లి మురళీధర్ రావు తదితరులున్నారు.

# సజావుగా పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీధరన్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీష్ యాదవ్, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ శ్రీవాత్సవ్, పోలీసు పరిశీలకులు, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీలతో కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో పెద్దపల్లి, మంథని, రామగుండం మూడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో మొత్తం 837 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 130 పోలింగ్ కేంద్రాలు భూపాలపల్లి జిల్లా పరిధిలోని 5 మండలాలలో ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి ఎం.చేతన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్, ఎసిపిలు ఎడ్ల మహేష్, తుల శ్రీనివాస రావు, పోలీసు అధికారులు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, అకౌంటింగ్ అధికారులు, సంబంధిత అధికారులున్నారు.

# సిఎం సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన కరీంనగర్ సిపి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో శుక్రవారం సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ స్థాయిలో సిఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద ప్రచార సభ ఏర్పాట్లను కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి పరిశీలించారు. నేడు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బహిరంగ సభ నిర్వహించనున్న సందర్భంగా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సభాస్థలిని, కేసీఆర్ ల్యాండ్ కానున్న హెలిప్యాడ్ ప్రాంతాలను కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి పరిశీలించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేశారు. సిపి అభిషేక్ మొహంతితో పాటు హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, పట్టణ సిఐ బర్పాటి రమేష్, రూరల్ సిఐ కిషోర్, ఎస్‌బి సిఐ సృజన్ రెడ్డి, ఎస్ఐ శ్రీధర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వంద శాతం సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారి పమేల సత్పతి**





**కరీంనగర్ ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును థర్డ్ జెండర్లు నూరు శాతం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఓటు హక్కుపై స్థానిక స్వశక్తి కళాశాలలో థర్డ్ జెండర్‌లకు నిర్వహించిన స్వీప్ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత పౌరులైన ప్రతి ఒక్కరు తమకు నచ్చిన వారిని ఎన్నుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నికల సంఘం ఓటు హక్కును కల్పించిందని, జిల్లాలో అర్హులైన 56 మంది థర్డ్ జెండర్లు ఓటు హక్కు కల్పించడం జరిగిందని, ఓటు హక్కు ఉన్నవారు నూటికి నూరుశాతం ఓటు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటు గుర్తింపు కార్డును కలిగి ఉండాలని, అప్పుడే భారత పౌరులుగా గుర్తించబడతారని పేర్కొన్నారు. వరంగల్ మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన కాలంలో థర్డ్ జెండర్‌ల సంఘాలతో నర్సరీల నిర్వహణ, పార్కుల నిర్వహణ వంటి అనేక కార్యక్రమాలతో పాటు ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేయడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ట్రాన్స్ జెండర్‌లపై చిన్నచూపు ఉండకూడదని, మొహమాటం, సంకోచ పడకుండా మనల్ని మనం గుర్తించుకోవాలని, ఓటు ఎంత ప్రధానమో మీ గుర్తింపును గౌరవించుకుని అదే విధంగా చెప్పుకునే హక్కును కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలోని ఓటు హక్కు ఉన్న 56 మంది థర్డ్ జెండర్లు వంద శాతం వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా మిగిలిన వారికి మీరు ఆదర్శంగా నిలిచి, ఓటు హక్కును సంపూర్ణంగా వినియోగించుకున్న జిల్లాగా కరీంనగర్‌కు పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. థర్డ్ జెండర్లు తక్కువగా ఉన్నచోట స్వయం సహాయక సంఘాల స్థాపనలకు ఇబ్బందులు ఎదురయినట్లయితే మెప్మా ద్వారా సంఘాలను బలోపేతం చేసుకోనేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓను ఆదేశించారు. ఆధార్, ఆహార భద్రత కార్డు ఎ విధంగా ఉన్నాయో అదే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరు గుర్తింపు ఎపిక్ కార్డులు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమం చివరగా ఓటు ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సరస్వతి, డిఆర్డిఓ శ్రీలత, సఖీ కేంద్రం నిర్వహకురాలు లక్ష్మీ, పిడి, మైత్రి ఎన్జిఓ విజయలక్ష్మీ, ఇతర అధికారులు, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగం నైతిక బాధ్యత

**- ప్రతి ఒక్కరు ఓటు వేయాలి - జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఓటు హక్కు వినియోగం నైతిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.గురువారం ఐడివోసి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఎన్నికల పరిశీలకులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి ఒక ఓటరు విధిగా ఓటు వేయాలని,నైతిక బాధ్యతను గుర్తించుకోవాలని అన్నారు.ఎన్నికల ప్రచారం కోసం అవసరమైన మైక్,వాహనం వినియోగాలకు అనుమతుల కొరకు సువిధ యాప్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఇతర ప్రచార పత్రాలు,ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఆడియో, వీడియో, ఎల్ఇడి వాహనాలకు అవసరమైన అనుమతులకు నిర్ణీత ప్రోఫార్మాలలో ఎంసిఎంసినకు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఎన్నికల సిబ్బంది మాడల్ కోడ్‌ను ప్రభుత్వ యంత్రాంగం పకడ్బంధీగా అమలు పరుస్తున్నాయని తెలిపారు.సి విజిల్ యాప్‌ను 30 వేల మంది డౌన్ లోడ్ చేసుకున్నారని,ప్రతి అభ్యర్థి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటి నుండి ఖర్చులను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.అభ్యర్థులకు హ్యాండ్ బుక్,ఖర్చులకు సంబంధించిన బుక్కులు ఇవ్వడం జరుగుతుందని,వ్యయాలకు సంబంధించి రికార్డులను మూడుసార్లు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.ఫిర్యాదులు చేయదలిస్తే 1950,టోల్‌ఫ్రీ నెంబర్‌కు తెలియజేయవచ్చని అన్నారు.80 ఏళ్లకు పైబడిన వయోవృద్ధులు,40 శాతం కన్నా ఎక్కువ ఉన్న దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈవిఎం కమీషనింగ్,మాక్ పోలింగ్ సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకూడదని అన్నారు.ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించాలని వివరించారు.పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల లోపు ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని,గుంపులు గుంపులుగా ఉండకూడదని తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అభ్యర్థి క్రిమినల్ కేసులకు సంబంధించిన వివరాలు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాల్లో నిర్ణీత గడువులోగా మూడు సార్లు ప్రచురించాలని అన్నారు.ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునే సమయంలో ఎపిక్ కార్డుతో పాటు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక కార్డు వెంట తీసుకొని వెళ్లాలని తెలిపారు.నేటి నుండి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు,ఓటరు గైడ్‌లను బూత్‌స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర,కోరుట్ల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్.రాజేశ్వర్, వివిధ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

